# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 151, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 20 - ఆగష్టు - 2025


## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహాత్మా గాంధీ బంధువు?



దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు.


### ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. మిగతా..2లో

# దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారు

- సింధు జలాల ఒప్పందం: నెహ్రూపై మరోసారి విరుచుకు పడ్డ ప్రధాని మోదీ
- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్



ఢిల్లీ: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ మిగతా..2లో

### నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక



ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.



### కాళేశ్వరం కమిషన్ నివేదిక...

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్

### యూరియా సమస్యపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఆందోళన



దిల్లీ: తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది

### విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను

## వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క

రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు



హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణం



### కాలిఫోర్నియా ప్రమాదంపై గవర్నర్, ట్రంప్ పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధం

- అక్రమ వలసదారులకు లైసెన్స్ ఇచ్చి అమెరికన్ల ప్రాణాలు తీస్తున్నారన్న ట్రంప్ కార్యాలయం
- ట్రంప్ హయాంలోనే ఆ డ్రైవర్ అమెరికాకు వలస వచ్చాడంటూ తిప్పికొట్టిన గవర్నర్
- రాంగ్ యూటర్న్ తీసుకుంటూ ప్రమాదానికి కారణమైన భారత సంతతి డ్రైవర్

# ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు...


## పేరు చెప్పొద్దన్నాడు: సీఎం చంద్రబాబు





### మంగళగిరిలో పీ4 సభ హాజరైన సీఎం చంద్రబాబు ఓ అజ్ఞాత భక్తుడి గురించి వెల్లడించిన వైనం


అమరావతి: కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామికి ఓ అజ్ఞాత భక్తుడు అత్యంత భారీ విరాళాన్ని సమర్పించనున్నారు. ఏకంగా 121 కిలోల మేలిమి బంగారాన్ని స్వామివారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆసక్తికర విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన 'పీ4' (ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం) కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఆ అజ్ఞాత భక్తుడి గురించి కొన్ని వివరాలు పంచుకున్నారు. "నాకు బాగా తెలిసిన ఒక భక్తుడు ఉన్నారు. ఆయన ఒక కంపెనీ పెట్టాలనుకుని, ఎంతో కష్టపడి స్థాపించారు. వ్యాపారంలో విజయవంతం అయ్యారు. ఇటీవల తన కంపెనీలోని 60 శాతం వాటాను విక్రయించారు. దాని ద్వారా ఆయనకు సుమారు 1.5 బిలియన్ డాలర్లు, అంటే మన కరెన్సీలో దాదాపు 6 కోట్ల రూపాయలు వచ్చాయి" అని తెలిపారు. "ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా మిగతా..2లో





### శ్రీశైలం జలాశయం 10 గేట్లు ఎత్తి నీటి విడుదల..

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 3,38,218 క్యూసెక్కులు చేరుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 స్పిల్ వే గేట్లు ఎత్తి 3,04,690 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,153 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీలుగా కొనసాగుతోంది







### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

- మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్
- 'హరిహర వీరమల్లు' చిత్రానికి ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణ
- పవన్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని పిటిషన్‌లో అభ్యర్థన





### ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

### మంత్రి వంగలపూడి అనిత

- ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదు
- అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం
- అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

# "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది.

మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు'





### పరిస్థితి ఎలా మారిందంటే..
### ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..
### అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!
### భారత్ సంబంధాలను నాడు దెబ్బతీసిన సూపర్ 301?

ఇంటర్నెట్‌డెస్క్: "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు" అని భారత వాణిజ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని మిగతా..2లో



### పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

బంగారు కుటుంబాలు- మార్గదర్శులతో సీఎం ముఖాముఖి

పీ-4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది

మార్గదర్శులుగా 1.40 లక్షల మంది

పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు

# దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారు

మొదటి పేజీ తరువాయి



రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

## ఓ వ్యక్తి తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారం ఇస్తున్నాడు...




"ఈ సంపద అంతా తనకు ఆ వెంకటేశ్వర స్వామి దయ వల్లే వచ్చిందని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. అందుకే స్వామివారికి తిరిగి కృతజ్ఞతగా ఏదైనా సమర్పించుకోవాలని భావించారు. ఈ క్రమంలోనే 121 కిలోల బంగారాన్ని విరాళంగా ఇస్తున్నారు. దీని విలువ సుమారు రూ. 150 కోట్లు ఉంటుంది. అయితే, తన పేరును ఎక్కడా బయటపెట్టవద్దని ఆయన ఒక లేఖ ద్వారా స్పష్టంగా కోరారు" అని చంద్రబాబు వివరించారు.

ఈ విరాళం గురించి మరిన్ని ఆసక్తికర విషయాలను చంద్రబాబు పంచుకున్నారు. "సాధారణంగా తిరుమలలో స్వామివారికి రోజుకు సుమారు 120 కిలోల ఆభరణాలు అలంకరిస్తారు. యాదృచ్ఛికంగా ఈ భక్తుడు కూడా 121 కిలోల బంగారం ఇస్తున్నారు. బహుశా ఈ విషయం ఆయనకు తెలిసి ఉండకపోవచ్చు. ఒకే వ్యక్తి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇస్తున్నారంటే, అది ఆయనకు దేవుడిపై ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత: చంద్రబాబు

మంగళగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పీ4' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 'బంగారు కుటుంబాలు – మార్గదర్శకుల'తో ముఖాముఖి నిర్వహించారు. పుట్టిన ప్రతి ఒక్కరికీ మరణం తప్పదని, కానీ జీవించిన కాలంలో నలుగురికీ గుర్తుండిపోయేలా మంచి పనులు చేస్తేనే జీవితానికి సార్థకత లభిస్తుందని చంద్రబాబు పిలుపునిచ్చారు. సమాజ సేవ, దాతృత్వం వంటి గుణాలను అలవర్చుకోవాలని, ఆ అజ్ఞాత భక్తుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఉగాది నాడు లాంఛనంగా ప్రారంభమైన ఈ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల బంగారు కుటుంబాలను, 1.40 లక్షల మంది మార్గదర్శులను గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. " దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.



ఉస్మానియా వర్సిటీ నుంచి..

జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జులైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007–11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిల మధ్య పోటీ అనివార్యమైంది.

ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహాత్మా గాంధీ బంధువు?

దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల వేడి నెలకొంది. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ప్రతిపక్షాల ఇండియా కూటమి రాజకీయేతర, పార్టీయేతర అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కోవలో పలువురు ప్రముఖుల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మీడియాకు అందిన వివరాల ప్రకారం ఈ జాబితాలో ఒక శాస్త్రవేత్త, మహాత్మా గాంధీ వారసుడు కూడా ఉన్నారు. వీరిలో ఇస్రో మాజీ శాస్త్రవేత్త ఎం. అన్నాదురై పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భారతదేశ చంద్రయాన్, మంగళయాన్ మిషన్లలో అన్నాదురై కీలక పాత్ర పోషించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాత్మా గాంధీ ముని మునిమనవడు తుషార్ గాంధీని కూడా ఉప రాష్ట్రపదవికి నామినేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయేతర వ్యక్తికి మద్దతు ఇవ్వడం ద్వారా, పార్టీ శ్రేణులకు అతీతంగా, విస్తృత ఆమోదం పొందే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు అభ్యర్థిని నిర్ణయించేందుకు ప్రతిపక్ష పార్టీలు ఈరోజు(మంగళవారం) మధ్యాహ్నం 12.30 గంటలకు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సమావేశం కానున్నారు. ఈ సమావేశం అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# "అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది

ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని వాణిజ్య మంత్రి దినేష్ సింగ్ చేసిన ప్రకటన. 1989లో భారత్‌పై అమెరికా ప్రభుత్వం 'సూపర్ 301' చర్యలపై స్పందన..!. ఇప్పటి చైనా వలే 1980ల చివర్లో అమెరికా ఆర్థిక వ్యవస్థతో జపాన్ తీవ్ర స్థాయిలో పోటీపడింది. దానిని లక్ష్యంగా చేసుకొని అమెరికా చేపట్టిన చర్యలకు చివర్లో భారత్ బాధిత దేశంగా మారింది. ఇక 2025లో చైనాను టార్గెట్ చేసుకొని ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది. వాషింగ్టన్ నుంచి తయారీ రంగాన్ని బీజింగ్ లాగేసుకోవడంతోనే ఈ చర్యలు అని పేర్కొనడం అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అగ్రరాజ్యం అసలు విషయాన్ని పక్కనపెట్టి భారత్‌పై చర్యలకు నడుం బిగించడం విడ్డూరంగా ఉంది. భారీగా వాణిజ్య మిగులు సాధించిన చైనాకు మినహాయింపులు ఇస్తూ.. భారత్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. నవంబర్ 10 వరకు బీజింగ్‌కు పన్నుల నుంచి ఊరట కల్పించింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయ చమురు రేట్లు పెరుగుతాయంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొనడం మరీ విడ్డూరంగా ఉంది. అమెరికా చర్యలపై ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ స్పందిస్తూ "చైనా విషయంలో ఉదారంగా ఉండటం.. భారత్‌పై కఠిన వైఖరిని ట్రంప్ అవలంభిస్తున్నారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది" అని వ్యాఖ్యానించారు. 1980ల్లో జపాన్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దీనికి వాణిజ్యంలో అమెరికా ప్రధాన ప్రత్యర్థి. టెక్నాలజీ విషయంలో రెండు దేశాలు సహకరించుకొంటున్నా.. వాణిజ్యం విషయంలో మాత్రం విపరీతమైన పోటీ ఉండేది. అమెరికాతో వాణిజ్యంలో జపాన్‌కు బిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. అప్పట్లో అమెరికా పత్రికలు దీనిని




తరచూ ఎద్దేవా చేసేవి.

అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

1981లో రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టాక.. వాణిజ్య లోటు తగ్గించుకోవడానికి జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని అమెరికా ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టింది. కానీ, 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ హయంలో కఠిన చర్యలు చేపట్టింది. ఆ దేశం ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటీవ్‌నెస్ యాక్ట్, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 సవరణలను తీసుకొచ్చింది. అసమంజస వాణిజ్య విధానాలు చేస్తున్న దేశాలను గుర్తించి వాణిజ్య ఆంక్షలు విధించింది. సెక్షన్ 301ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. మొదట్లో జపాన్ దీని లక్ష్యంగా మారింది. అప్పట్లో పారిశ్రామిక వేత్త అయిన డొనాల్డ్ ట్రంప్ కూడా జపాన్ అమెరికన్ల రక్తం పీల్చేస్తోందని విమర్శించినట్లు 2019లో సీఎన్ఎన్ పేర్కొంది.

ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..

1989 మే నెలలో సూపర్ 301 దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. దీనిలోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్, భారత్ ఉన్నాయి. అప్పట్లో అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు కేవలం 690 మిలియన్ డాలర్లు మాత్రమే మిగిలేవి. ఇక జపాన్‌కు బిలియన్ల డాలర్ల లబ్ధి ఉండేది. ఆ తర్వాత రాజీవ్ ప్రభుత్వం అధికారం కోల్పోయి వీపీ సింగ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఆయన కూడా రాజీవ్ వలే అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. భారత్‌కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, ఎగుమతులను నిలిపివేయడంతో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ బీమా రంగంలోకి అమెరికా కంపెనీలకు అనుమతి, సినీరంగం, హోం వీడియోస్ మార్కెట్లో అవకాశాలు, అగ్రరాజ్య కంపెనీలు ఇక్కడ సంస్థల్లో 50శాతం కంటే వాటాలను కొనుగోలు చేయడానికి అవకాశం వంటివి కీలక డిమాండ్లుగా ఉన్నాయి. భారత్ మాత్రం చాలా సహనంగా ఓపిక పట్టింది.

అమెరికాలోని ఓ చట్టం కారణంగా భారత్‌పై ఆంక్షల్లో జాప్యం జరిగింది. అప్పట్లో ఏ దేశంపైన అయినా చర్యలు చేపట్టాలంటే యూఎస్‌టీఆర్ దర్యాప్తు చేపట్టి.. సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంత నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల కొంత జాప్యం చోటు చేసుకొంది. 1990 ఏప్రిల్‌లో చర్చల కారణంగా సూపర్ 301 జాబితా నుంచి జపాన్, బ్రెజిల్‌ను తప్పించారు. భారత్ మాత్రం కొంతకాలం కొనసాగింది. అయితే భారత్‌పై చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం భారతలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది. దీంతో మన మార్కెట్లు తెరుచుకోవడంతో భారత్ తప్పించుకొంది. అమెరికా హఠాత్తుగా సంబంధం లేని దేశాలపై చర్యలకు తెగబడుతుందనడానికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణగా నిలిచింది. నాడు జపాన్ కోసం నేడు చైనా కోసం మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరికి భారత్ లక్ష్యంగా మారింది.

# మోదీ అంటే భయమా లేక భక్తా?.. పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు

హైదరాబాద్: తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.



ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### కాళేశ్వరం కమిషన్ నివేదిక... హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

### విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క

హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కాలిఫోర్నియా ప్రమాదంపై గవర్నర్, ట్రంప్ పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధం

అమెరికా: అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ ఘోర ప్రమాదం ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్ కు, దేశ అధ్యక్షుడి పాలనా యంత్రాంగం మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అక్రమ వలసదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తూ అమెరికన్ల ప్రాణాలు తీస్తున్నారంటూ కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యాలయం తీవ్రంగా మండిపడింది. గవిన్ తీరు సరిగా లేదని ఆరోపించారు. ఇంకెంతమంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోవాలంటూ సోషల్ మీడియా వేదికగా హోంలాండ్ సెక్యూరిటీ ప్రశ్నించింది. అయితే, సదరు డ్రైవర్ ట్రంప్ పాలనలోనే అక్రమంగా దేశంలోకి అడుగుపెట్టాడని, అక్రమ చొరబాట్లను అడ్డుకోవడంలో ఆయన విఫలమయ్యారని గవిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రమాదానికి నువ్వంటే నువ్వే కారణమని పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. అతడి ఇమిగ్రేషన్ స్టేటస్ ప్రస్తుతం పరిశీలనలో ఉందని, స్థానిక చట్టాల ప్రకారమే లైసెన్స్ మంజూరు చేశామని గవిన్ న్యూసమ్ స్పష్టం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

భారత సంతతికి చెందిన హర్జిందర్ సింగ్ అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించి అక్కడే ఉండిపోయాడు. కాలిఫోర్నియాలో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని ట్రక్ డ్రైవర్ గా స్థిరపడ్డాడు. ఈ క్రమంలో ఫ్లోరిడా హైవేపై కంటైనర్ ట్రక్కు నడుపుతూ రాంగ్ యూటర్న్ తీసుకున్నాడు. దీంతో వెనకే వచ్చిన ఓ కారు అదుపుతప్పి కంటైనర్ ను ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు కారులోని ముగ్గురు అమెరికన్లు అక్కడికక్కడే మరణించారు. కారు మొత్తం ధ్వంసమైంది. ఈ ప్రమాదంపై ట్రంప్ కార్యాలయం స్పందిస్తూ.. అమెరికాలో అక్రమంగా ఉంటున్న హర్జిందర్ సింగ్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వకుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని కాలిఫోర్నియా గవర్నర్ ను నిందించింది.

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించకుండా నిరోధించాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అయితే, ఈ దశలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. వివరాల్లోకి వెళితే, మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ సోమవారం ఏపీ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడం, వాటిని నిర్మించడం, ప్రచారం చేయడం, వాణిజ్య ప్రకటనల్లో కనిపించడం వంటివి చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా, 'హరిహర వీరమల్లు' సినిమా నిర్మాణంలో పవన్ కల్యాణ్ తన పదవిని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ చేపట్టారు. ప్రతివాదులైన సీబీఐ, ఏసీబీ, పవన్ కల్యాణ్‌లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. అయితే, న్యాయమూర్తి ఈ అభ్యర్థనను తోసిపుచ్చారు. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ తరఫు న్యాయవాదుల పేర్లను చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేశారు.

### ఓర్వలేకే రాజధానిపై వైకాపా దుష్ప్రచారం

అమరావతి: ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలి. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు పరిశీలిస్తాం. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధం. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసు" అని హోం మంత్రి అన్నారు.

### పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు

**బంగారు కుటుంబాలు– మార్గదర్శులతో సీఎం ముఖాముఖి**

మంగళగిరి: ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు– మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ–4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో భావోద్వేగానికి గురైన కృష్ణా జిల్లా వాసి పావని కంటతడిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. " డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక కార్యక్రమాలు చేశాను. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేశాం. పచ్చదనం–పరిశుభ్రత, నీరు–మీరు వంటి అనేక కార్యక్రమాలు చేశాం. పేదరిక నిర్మూలన ఇప్పటిది కాదు.. ఎన్టీఆర్ సిద్ధాంతమిది. ఆనాడు వెలుగు కార్యక్రమం తీసుకొచ్చాం. దీని ముఖ్య ఉద్దేశం పేదరిక నిర్మూలన. ఆర్థిక సంస్కరణ వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైంది. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మనుషులుగా బతకాలి.. చనిపోయాక కూడా మనల్ని గుర్తుపెట్టుకునేలా పనులు చేయాలి. మానవత్వంతో మంచి సమాజం కోసం పనిచేయాలని కోరుతున్నా. మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి. పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకోవడం స్వచ్ఛందమే. దీనిలో ఎలాంటి ఒత్తిడి లేదు. 15లక్షల టార్గెట్‌ను త్వరలోనే చేరుకుంటాం." అని సీఎం అన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. దత్తతకు సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ఆయన అందజేశారు.

## వికలాంగుల పెన్షన్లను భారీ ఎత్తున
# తొలగించడం చాలా దారుణం
### వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్) :రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లను భారీ ఎత్తున తొలగించడం చాలా దారుణమని వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది కి పైగా.వికలాంగుల పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించారని. మానసిక వికలాంగులు. వికలాంగులు. పెన్షన్ల పైనే బ్రతుకుతున్నారని. వైయస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా 7821 మందికి పెన్షన్లను తొలగించడం జరిగిందని . బద్వేల్ నియోజకవర్గం లో భారీ ఎత్తున వికలాంగుల పెన్షన్లను తొలగించారని. బాధితులు వాపోతున్నారని...40 శాతం పైగా సర్టిఫికెట్ లో ఉన్నాను వారందరినీ తొలగించారని. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్హత కలిగిన ప్రతి ఒక్క వికలాంగులకు పెన్షన్లు ఆరు నెలలకు ఒకసారి ఇచ్చేవారని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు కావస్తున్న ఇప్పటికీ కొత్త పెన్షన్లను ఇవ్వకుండా పాత పెన్షన్లను తొలగించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం 40% పైనున్న తొలగించిన వికలాంగులకు తిరిగి పెన్షన్లను మంజూరు చేయాలని అలాగే కొత్త వారికి కూడా మంజూరు చేయాలని నాగార్జున రెడ్డి కోరారు.

## గంగా పార్వతి గంగేశ్వర స్వామి ఆలయంలో
# పూజలు సమర్పించిన శాసనసభ్యులు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడిలో శ్రీ గంగా పార్వతీ సమేత గంగేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి పూజలు అర్పించిన శాసనసభ్యులు అనంతరం శివాలయం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు వారితోపాటు ఆలయ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన ఆలయ కమిటీ సభ్యులందరూ కూడా ఈ ఆలయానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆలయ అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని తెలియపరిచారు.

## అంగరంగ వైభవంగా స్వర్గీయ
## నందమూరి తారక రాముని విగ్రహ ఆవిష్కరణ



ఏలూరు జిల్లా ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలోని 'అన్నపనేనివారిగూడెం గ్రామంలో టీడీపీ నాయకులు శ్రీ బొల్లినేని సత్యనారాయణ -శైలజ దంపతులచే ఏర్పాటు చేసిన స్వర్గీయఎన్టీఆర్ విగ్రహం అత్యంత సుందరంగా,జీవకళ ఉట్టిపడే విధంగా ఉందంటే అతిశయోక్తి కాదు. అన్నపనేనివారిగూడెంలో ప్రతిష్ఠించిన అత్యంత సుందరమైన తారకరాముని విగ్రహాన్ని పోలిన విగ్రహాలు ఏలూరు జిల్లా పరిధిలోనే ఎక్కడా లేకపోవడం విశేషం. అంగరంగ వైభవంగా, జనం కేరింతలతో,ఆ వరుణ దేవుని దీవెనలతో అత్యంత వైభవోపేతంగా రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ శ్రీ గన్ని వీరాంజనేయులు మాజీ మంత్రి పీతల సుజాత ,జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ ,మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ అధ్యక్షతన ఆ తారక రాముని విగ్రహావిష్కరణ చేసిన "చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమా ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

## నూతన పాఠశాల భవనాలకు
## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బిల్లిమెల్లి, కనకాద్రి పురం గ్రామంలో సుమారు ఇరవై ఏడూ లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే రెండు పాఠశాల నూతన భవనాలకు శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం



ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని నాణ్యమైన భవనాలు నిర్మించడంతోపాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. బిల్లిమెల్లి గ్రామ పాఠశాలకు కొత్త భవనం రావడం వల్ల విద్యార్థులకు మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, కరాటం ఉమా గారు, జనసేన జోనల్ కమిటీ మెంబర్ చోడిపింది సుబ్రహ్మణ్యం, టిడిపి మండల ప్రెసిడెంట్ పారేపల్లి నరేష్, కాకా లక్ష్మి, జానకి రామరాజు, కోనా కుమార్ బాబు. మద్దు తేజ,జనసేన సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన పోలవరం శాసనసభ్యులు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం పరింపుడి గ్రామంలో ఒక కోటి అంచనా వ్యయంతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని, రాబోయే రోజుల్లో కూడా గ్రామాల అభివృద్ధికి మరిన్ని పనులు చేపట్టనున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, జనసేన నాయకులు, గ్రామస్తులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో నకిలీ మద్యం కలకలం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో నకిలీ మద్యాన్ని తయారుచేసి బెల్టు షాపులకు అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ జంగారెడ్డిగూడెం వేగవరానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు గత కొంతకాలంగా నకిలీ మద్యం తయారుచేస్తున్నట్టు వెల్లడించిన అధికారులు తోబయ్ తోమిది బ్రాండ్ మద్యం బాటిల్లను షాపులో కొనుగోలు చేసి దానిలో ముప్పై ఎంఎల్ లిక్కర్ను బయటకు తీసి కొనుగోలు చేసిన క్యాప్ లతో సీల్ తయారీదారుల వద్ద నుండి ఇరవై వేల మద్యం బాటిళ్ల క్యాపులు, సుమారు ఆరు వందలుకు పైగా కాళీ మద్యం ఓ ఏ బి బాటిళ్లు స్వాధీనం అలాగే తోబాయ్ ఆరు నకిలీ మద్యం బాటిళ్లు తయారీదారుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న అధికారులు.

## ఉపాధి హామీ పని లబ్ధిదారులకు
## ముఖ ప్రామాణికరణ ద్వారా పోస్ట్ ఆఫీసు సేవలు




ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఉపాధి హామీ పని లబ్ధిదారులు పోస్ట్ ఆఫీసు వద్ద ఇండియా పోస్ట్ పేమెంట్స్ అకౌంటు ఓపెన్ చేసుకుని వేలిముద్ర లేదా ముఖ ప్రామాణికరణ ద్వారా నగదు ఉపసంహారణ చేసుకోవచ్చు అని ఏలూరు కలెక్టర్ కె వెట్రిసెల్వి తెలిపారు, మరియు పోస్ట్ ఆఫీసు ముఖ ప్రామాణికరణ పోస్టర్ ను మంగళవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ విడుదల చేయడం జరిగింది, వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఈ ఎస్ వర్కర్స్ అందరూ పోస్ట్ ఆఫీసు ఐ పి పి బి అకౌంటు ప్రారంభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సేవలు పొందాలన్నారు.

## వ్యవసాయ సాహకార పరపతి సంఘం
## నూతన అధ్యక్షుడిగా దుగ్గిన శీను ప్రమాణస్వీకారం



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పి ఏ సి ఎస్ నూతన అధ్యక్షుడిగా దుగ్గిన శీను ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించబడి డప్పులు, మేళాలు, సాంస్కృతిక బృందాలు, బైక్ ర్యాలీలతో ఊరంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. రైతులు, యువత, మహిళలు విశేషంగా పాల్గొని దుగ్గిన శీనును అభినందించారు. అనంతరం సభా కార్యక్రమం జరిగింది. కొత్త అధ్యక్షుడు దుగ్గిన శీను ప్రమాణ స్వీకారం అనంతరం మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటానని, పిఎసిఎస్ ను పారదర్శకంగా నడిపిస్తూ ప్రతి రైతు సభ్యుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని, రుణాల పంపిణీ, విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎలాంటి అవినీతి చోటు చేసుకోకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ రైతు ఆధారంగా నడిచే పిఎసిఎస్ వ్యవస్థ ప్రతి గ్రామానికి అతి ముఖ్యమని, కొత్త అధ్యక్షుడు దుగ్గిన శీను రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీనివాస్, బిజెపి మండల ప్రెసిడెంట్ గొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ జ్యేష్ట రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకురాలు గంగిరెడ్ల మేఘాలదేవి, జనసేన సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, మాజీ జెడ్పిటిసి చింతల వెంకటరమణ, టిడిపి మండల నాయకురాలు ఆకుల అరుణ, జనసేన నాయకులు కోన కుమార్ బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మద్దు మోహన్, దిప్పకాయలపాడు సొసైటీ అధ్యక్షులు యనమద్దుల ప్రసాద్,రామానుజపురం సొసైటీ అధ్యక్షులు కొనే శ్రీనివాస్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘ నాయకులు, సొసైటీ సభ్యులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, పాల్గొన్నారు. పట్టణం మొత్తం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతంగా జరిగింది.

# బద్వేల్ అర్బన్ సీఐగా లింగప్ప..




**బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ అర్బన్ సీఐ గా లింగప్ప బాధ్యతలు తీసుకున్నారు.. అతనికి బద్వేల్ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..**

## జాతీయ ప్రతిభ అవార్డుకు గన్నవరం
## స్థానిక స్రవంతి హై స్కూల్ మ్యాథ్స్ ఉపాధ్యాయులు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా గన్నవరం మండలం, గన్నవరం స్థానిక స్రవంతి స్కూల్ మాథ్స్ ఉపాధ్యాయులకు జాతీయ ప్రతిభా అవార్డ్స్ ఎంపిక అయినందుకు స్కూల్ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, గుంటూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్ టీచర్స్ ఆర్గనైజేషన్ కె వి ఆర్ %ఒ% జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారు ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కిడా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (టీచర్స్ డే) సందర్భంగా ఆయన పేరా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభ పురస్కారాలు ప్రకటింస్తారు. ఈ జాతీయ ప్రతిభ అవార్డుకు గన్నవరం స్థానిక స్రవంతి హై స్కూల్ మ్యాథ్స్ ఉపాధ్యాయులు సింగిరెడ్డి నాగరాజు,బాపట్ల అశోక్ కు ఈ అవార్డుల వేడుక ఈ నెల 31 వ తేదీన గుంటూరు లోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు మధ్యాహ్న 2:00 లకు సత్కరించబడును అని తెలియజేసారు. జాతీయ ప్రతిభా అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ కొమ్మనేని రామకృష్ణ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



## గణేష్ మండపాలలో డీజే సౌండ్ బాక్సులకు
## అనుమతి లేదు డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకరరావు



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం తిరుపతి జిల్లా డక్కిలి మండలం సబ్ ఇన్స్పెక్టర్ శివశంకరరావు రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు ప్రజలకు ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ శివశంకరరావు మాట్లాడుతూ ముఖ్యంగా పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు అల్లర్లకు తావు లేకుండా నిమజ్జనం కార్యక్రమం చేసుకోవాలని, డీజే సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయరాదని అలా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాళ్లపై కేసు నమోదు చేసి డీజే లను సీజ్ చేస్తామని తెలిపారు అదేవిధంగా పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలు కాకుండా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు

## రైతులకు ఈ-పంట నమోదు తప్పనిసరి డక్కిలి ఏవో- శిరీష




వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ తిరుపతి జిల్లా డక్కిలి మండలం మోపూరు,నడింపల్లి గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖ సిబ్బంది వారిచే,పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ కాలం నందు పంట వేయు ప్రతి రైతు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఈ పంట నమోదు చేపించుకోవాలని,ఈ-పంట నమోదు ద్వారానే వ్యవసాయ శాఖ ప్రభుత్వ పథకములు వర్తిస్తాయని, కావున ప్రతి రైతు ఈ-పంట నమోదును చేసుకోవాలని తెలియజేశారు.ప్రస్తుతం వరి పైరు పై వచ్చే పురుగు మరియు తెగుళ్ళ గురించి రైతులకు అవగాహన కల్పించారు.అన్నదాత సుఖీభవ మరియు పి.యం కిసాన్ రానివారు తగు పత్రాలతో రైతుసేవ కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శివకుమార్, మోపూరు మరియు నడింపల్లి గ్రామ రైతులు,ప్రజలు, తదితరులు పాల్గొనారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను ఇప్పించండి
గాలి.మురళి నాయుడు



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పింఛన్లు వెరిఫికేషన్ లో భాగంగా మండలంలో కొంతమందికి పింఛన్లు తొలగించారు. చాలామంది నిరుపేదలు ఉన్నారు. ఈ పింఛన్లను క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన నిరుపేదకు అర్హులైన ప్రతి ఒక్కరకి పింఛను వచ్చేలా చూడాలని మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు తొట్టంబేడు మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఎంపీడీవో సురేంద్రనాథ్ కి సూచించారు. తప్పు చేసిన వందమంది తప్పించుకున్న ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు అన్న సత్యాన్ని గుర్తు చేస్తూ.. అర్హత కలిగిన నిరుపేదలకు అన్యాయం జరగకూడదన్నారు. అనంతరం పింఛన్లు రద్దు అయ్యాయని మండల కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సమాధానం ఇస్తూ మీ వెంట నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.

## ఫోటోగ్రాఫర్ లీల ప్రసాద్ కి ఘన సన్మానం



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా బాపట్ల చీల్ రోడ్ సెంటర్ బీసీ సంఘం కార్యాలయం నందు ఫోటోగ్రాఫర్ లీల ప్రసాద్ ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ, సినీ పరిశ్రమలో గాని అనేక రంగాలలో ఫోటోగ్రాఫర్ తోనే అద్భుతమైన చిత్రీకరణ చేయగలుగుతారని వారి కృషిని మనమందరం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారి కష్టానికి ఫలితం ఈ ప్రభుత్వాలు గుర్తించి వారికి ప్రత్యేక పరికరాలు సబ్సిడీ రూపంలో అందించే విధంగా చూడాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ దేశ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్న నేషనల్ కరాటి ఛాంపియన్ శ్రవణ్ కుమార్ మంచి మనసున్న మిత్రుడు పోలయ్య మైనార్టీ నాయకులు జాకీర్ బీసీ నాయకులు దేవరపల్లి చెంచు బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## రాక్ మాన్ పరివర్తన ఫౌండేషన్
## కంపెనీ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు మండలం పాగాలి గ్రామం నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ట్యాంక్ సదుపాయాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో రాక్ మెన్ పరిశ్రమ పరివర్తన



ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీటి వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాక్ మాన్ కంపెనీ వారు మాట్లాడుతూ భావి భారత దేశ పౌరులుగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు విద్య ఎంత అవసరమైనధని తెలిపారు.విద్యార్థులకు ఎంత శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెలుగుదేశం నాయకులు కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హత్యారాజకీయాలకు తెరలేపుతుంది - మండల టి.డి.పి



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: ప్రశాంతమైన కావలినియోజకవర్గం లోఫ్యా క్షన్ రాజకీయాలతో హత్యారాజకీయాలకువైసిపి తెరలేపుతుందని,వారివిష సంస్కృతికిచరమగీతం పాడుతామనిబోగోలు మండలంలోని టిడిపిశ్రేణులు మంగళవారంసాయంత్రం కదం తొక్కాయి. కావలిశాసనసభ్యుడు దగుమాటివెంకటకృష్ణారెడ్డిపై హత్యాయత్నంచేసేందుకు యం.ఎల్.ఎకిచెందినఅన్నవరంక్వారీ పరిసరాలలో కావలిమాజీశాసనసభ్యుడురామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రిక్కీ నిర్వహించడాన్నివారుతీవ్రంగా ఖండించారు. బోగోలుఅంబేద్కర్ విగ్రహంవద్ద మండలకన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారుమాట్లాడుతూ కావలినియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిష సంస్కృతికి వైసీపీశ్రేణులు తెరలేపుతున్నాయన్నారు. తమ నాయకునిపై హత్యాయత్నం చేసినవారందరినీతక్షణంఅరెస్టు చేసి కఠినంగాశిక్షించాలని వారుడిమాండ్ చేశారు. పై కార్యక్రమానికితెలుగుదేశం,బిజెపి, జనసేననాయకులు, కార్యకర్తలుభారీగా తరలివచ్చారు.

## ప్రతిభావంతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటిఆడిటోరియంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఉపకారణాల కొరకు స్క్రీనింగ్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపకారణాల స్క్రీనింగ్ క్యాంపు, ఐ క్యాంపు ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక ఆధార్ ను విద్యార్థులకు అందించారు. ఐఐఐటి లో సీటు సాధించిన షేక్ సాబిర్ బాషా అనే విద్యార్థికి సన్మానం చేశారు. ఒక విద్యార్థినికి వీల్ చైర్ ను అందించారు. ప్రతి ఒక్కరికి ఈ స్క్రీనింగ్ క్యాంపు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసిచైర్మన్ చేకూరి సుబ్బారావు మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జోనల్ మహిళా ప్రెసిడెంట్-ఇంచార్జ్ గా ఎన్నికైన గంగసాని లక్ష్మిహుస్సేన్ రెడ్డి.



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మిహుస్సేన్ రెడ్డి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జోనల్ మహిళా ప్రెసిడెంట్ -ఇన్చార్జిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డిని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునంద, కాకాని పూజిత రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళ జిల్లా కార్యదర్శి గాయకవాడ సుహాసిని పార్టీ పట్టణ అధ్యక్షురాలు ఓరుగంటి పద్మ,పందిటి వెంకటలక్ష్మి, వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోల్ల నరసింహారావు జన్మదిన వేడుకలు నిర్వహించిన....

## యారవ శ్రీనివాసులు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం లక్ష్మీ నరసాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులు టిడిపి యువ నాయకులు బోల్ల నరసింహారావు జన్మదిన వేడుకలను



కందుకూర్ రోడ్ లోని స్థానిక మహాలక్ష్మి డైరీ నందు ఘనంగా నిర్వహించారు ఆయనను కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, టిడిపి నాయకులు వాయినేని రాఘవ, కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమీర్జాన్, ఉప అధ్యక్షులు కోటిరెడ్డి, సొసైటీ చైర్మన్ పాలపర్తి రమణయ్య, పట్టణ మాజీ అధ్యక్షులు కాజా రహమతుల్లా, ఫత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## బోల్ల నరసింహారావు జన్మదిన వేడుకలు నిర్వహించిన ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు టిడిపి యువ నాయకుడు గొల్ల మాల్యాద్రి గారి తనయుడు బోల్ల నరసింహారావు జన్మదిన వేడుకలను మహాలక్ష్మి డైరీలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఘనంగా నిర్వహించారు ఆయనకు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, రామ్మూర్తి, ఇండ్ల నరసింహారావు, గాడి మాలకొండయ్య, సుంకే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలోనే పురుగుల మందు తాగిన వీఆర్ఏ

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 19 (శుభోదయం న్యూస్) : కంచ చేను మేస్తే కాపేమి చేయగలడు అన్న చందంగా నల్లచెరువు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి ఒకరి భూమిని మరొకరికి ఆన్లైన్ చేస్తూ బాధితులు ఆత్మహత్యాయత్నాలకు ప్రయత్నించే స్థాయికి చేరుస్తున్న ఘటన మంగళవారం తాజాగా వెలుగులోకి వచ్చింది.తన భూమిని తొలగించి వేరొకరి పేరిట పట్టా చేశారని తాహాసిల్దార్ కార్యాలయంలోనే వీఆర్వో ఎదుట పురుగుల మందు తాగి వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో కలకలం రేపింది.మండల పరిధిలోని ఓరవాయి గ్రామానికి చెందిన వీఆర్ఏ రంగస్వామి తమకు,తమ దాయాదులకు గత కొన్ని ఏళ్లుగా భూవివాదం జరుగుతోందన్నారు. ఈ సమస్య మీద తాము గతంలోనే 5,6 ఏళ్లుగా 396.1, 396.2 సర్వే సర్వే నెంబర్లలో భూ పరిష్కారం కోసం కోర్టుకు వెళ్ళామని తెలిపారు.ఇప్పటి వరకు భూ వివాదం పరిష్కారం కాలేదన్నారు.వీఆర్వో నిర్మల, గతంలో పనిచేసిన తాసిల్దార్ రవికుమార్ ఇద్దరూ కలిసి 2019లో ఈ పాస్ పుస్తకం వచ్చినా దానిని కూడా మరొకరికి ఆన్లైన్లో ఎక్కించారని ఆరోపించారు. దీనికి ఇతరుల వద్ద వేలకు వేల రూపాయలు లంచం తీసుకున్నట్లు ఆరోపణ చేశారు. తమకు న్యాయం చేయాలని ఎన్నిసార్లు వారికి మొరపెట్టుకున్నా వినకుండా నీకు చేతనైంది చేసుకో అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఎంతో మంది వద్ద పలు రకాల పనులకు వేలకు వేల రూపాయలు వసూలు చేసి తామే ఇచ్చామని వాపోయాడు.తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి ఒక్క సిబ్బందికి కంప్యూటర్ ఆపరేటర్లు సైతం మధ్యవర్తిగా వ్యవహరించి డబ్బులు ఇప్పించినట్లు ఆరోపించాడు. ఎంతటికీ తనకు న్యాయం జరగలేదని చివరికి ఏమి చేయలేక తాను పురుగుల మందు తాగి చనిపోతానని చెప్పినా కూడా నువ్వు చచ్చిపోతే నీకే నష్టం నాకేం కాదు అని వీఆర్వో సెలవిచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఏం చేయాలో దిక్కుతోచక ఆత్మ హత్య శరణ్యంగా భావించి పురుగుల మందు తాగి




ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం విఆర్ఓ నిర్మలకు,వీఆర్ఏ రంగస్వామికి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.తీవ్ర మనస్థాపానికి గురైన రంగస్వామి విఆర్ఓ నిర్మల ఎదుట పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశారు. గుర్తించిన కార్యాలయ సిబ్బంది హుటాహుటిన రంగస్వామిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రథమ చికిత్స చేసి 108 వాహనం ద్వారా కదిరికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు రామస్వామి బంధువులు పేర్కొన్నారు.

వీఆర్ఓ నిర్మలాను వివరణ

ఈ విషయమై విఆర్ఓ నిర్మలను వివరణ కోరగా వీఆర్ఏ రంగస్వామి భూమి కోర్టులో ఉన్న విషయం వాస్తవమేనన్నారు.కోర్టులో ఉన్న భూమికి కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ లేకపోవడంతో ఉన్నతాధికారుల సలహా మేరకు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ఆ సర్వే నెంబర్లలో ఉన్న వారి దాయాదులు అయిన గొడ్డవెలుగుల క్రిష్టప్ప, వెంకటరమణ,చిన్నారెడ్డిప్పల భూమిలో,రంగస్వామి సాగు విస్తీర్ణం కన్నా అడంగల్లో ఎక్కువగా రంగస్వామి ఎక్కించుకున్నాడని తెలిపారు.సర్వే ప్రకారమే ఆయన దాయాదుల పెద్దమనుషుల సమక్షంలోనే ఉన్న 1 ఎకరా 80 సెంట్లు భూమిని హక్కుదారులకు ఎంత ఉంటే అంత వారివారికి ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. రంగస్వామి తమపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమన్నారు. చట్టపరంగా ఏదైతే చేయాలో అదే చేశానని తెలిపారు. ఉన్నతాధికారులు సైతం గతంలోనే దీనిని పరిశీలించారని తెలిపారు. భూమిని తొలగించే ముందు రంగస్వామికి నోటీసులు కూడా పంపించామని ఏ ఒక్క నోటీసుకు కూడా అతను సమాధానం ఇవ్వలేదని వాపోయారు. నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడంతో గ్రామ సర్వేయర్లు మండల సర్వేయర్లు అప్పటి తహసీల్దార్ పరిశీలించిన అనంతరం భూమిని తొలగించడం జరిగిందన్నారు.ఇందులో ఎటువంటి అవకతవకలు జరగలేదన్నారు.రంగస్వామికి సంబంధించిన భూమి మొత్తం ఆయనకే ఉందని తెలిపారు. తహసిల్దార్ వివరణ ఈ విషయమై తహసిల్దార్ జమానుల్లా ఖాన్ వివరణ కోరగా రంగస్వామి భూవివాదం గత ఆరు సంవత్సరాల నుండి జరుగుతోందని తమ దృష్టికి ఇప్పటివరకు రాలేదన్నారు.తాము మండలంలో విధులు నిర్వహించబడి కేవలం ఒక నెల మాత్రమే అయిందన్నారు. గతంలో ఏం జరిగిందో మరొకసారి విచారణ జరిపి రంగస్వామి అర్హుడైతే తన భూమి తనకు ఇప్పిస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యే పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే ను అరెస్ట్ చేయాలి

### అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించిన టిడిపి నేతలు

### అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహంవరకు నిరసన ర్యాలీ

### సూత్రధారులు, పాత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలని కూటమి నేతలు డిమాండ్



(శుభోదయం న్యూస్) కావలి: కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. టిడిపి నేతల నిరసన కార్యక్రమంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి అన్నవరం క్వారీ వద్దకు వస్తున్నారన్న సమాచారం అందుకొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మారణాయుధాలతో దాడి చేయాలని, డ్రోన్ల సహాయంతో ఎమ్మెల్యే ని కనిపెట్టాలని కుట్ర పన్నడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమం మారిపోవడం, క్వారీకి వెళ్లక పోయేసరికి ప్రమాదం తప్పిందని, అక్కడ ఉన్న సిబ్బందిపై దాడికి దిగడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే అనుచర్ల చేతిలోని మారణాయుధాలను, వారి అనుచరులు కొంతమందిని అదుపులో తీసుకోవటం జరిగిందని తెలిపారు. నిందితులు కొంతమంది మాత్రమే దొరకటం జరిగిందని, మరి కొంతమంది పారిపోవటం జరిగిందని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని, అలాగే ఈ ఘటతో ప్రమేయం ఉన్న వారి అనుచరుల మొత్తాన్ని అరెస్ట్ చేయాలన్నారు. ప్రశాంతమైన కావలిని హత్యా రాజకీయాలకు నిలయం చేస్తారా? అంటూ రెక్కీ ఘటనపై టీడీపీ నేతలు భగ్గుమన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి హింసాత్మక, విధ్వంసక ఆలోచనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమంటు ఆయన ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మహాజన సైన్యం సురేంద్ర, పెద్ద ఎత్తున తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం పట్టణం అర్టీసీ ప్రయణ ప్రాంగణం అభివృద్ధి మరిచిన ఆనాటి మంత్రి

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ప్రజాప్రతినిధులు, అధికారులు ఉదాసీనత కారణంగా యర్రగొండపాలెంలో ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. ఏబస్సు ఏదారిన వస్తుందో తెలియని పరిస్థితి ఆనాటి వైసీపీ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అట్టహాసంగా ఊరికి దూరంగా ఉన్న ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని పట్టణం మధ్యకు తెచ్చినప్పటికి వారి ఉదాసీనత కారణంగా యర్రగొండపాలెం లో ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. లోపలకు ,బయటకు అంటూ రెండు రహదారులు ఉన్నప్పటికి జాతీయ రహదారి పొడవున డివైడర్ ఉండటంతో మార్కాపురం వైపునుంచి వచ్చె బస్సులు లోపలి గెటు గుండా వస్తున్నప్పటికి మాచర్లవైపునుంచి వచ్చె బస్సులు డివైడర్ ఉండటంతో డివైడర్ చుట్టు తిరిగి లోపలకు రవాలసిఉన్న ఆబస్సులు బయటకు పోయే దారి గుండానే ప్రయాణ ప్రాంగణంలోకి వస్తుఉండటంతో దీంతో ఎదురెదురు బస్సులు తారసా పడుతుండటంతో ప్రమాదాలకు దారితీస్తుంది , ఈ సూచిక గురించి వారిని హెచ్చరించే నాధుడుడు కనిపించడంలేదు , బస్టాండ్ ప్రారంభం మొదట్లో ప్రాయంణప్రాంగణం బయటకు వచ్చె దారి ఎదురు ప్రదానా రహాదారి డివైడర్ పగుల గొట్టించి ప్రయాణప్రాంగణంలోకి దారికల్పిస్తామని చెప్పిన నాటి ప్రజాప్రతినిధులు ,అధికారులు ఉదాసీనతగా వ్యవహరించి మాట మరిచారు ... డివైడర్ పగల గొట్టించి ప్రయాణ పప్రాంగణంలోకి దారి కల్పించక పోవాడంతో లోపలకు రావాలసీన కొన్ని బస్సులు రోడ్డుపైనే అపుతుండడంతో ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. యర్రగొండపాలెం మండల




కేంద్రంలో మూడు దశాబ్దాల క్రితం పట్టణానికి దూరంగా లక్షల వ్యయంతో బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. నాటి నుంచి నేటి వరకు అక్కడికి ప్రయాణికులు వెళ్లిన దాఖలాలు లేవు. దాంతో అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ నిరుపయోగంగా పడిఉన్న డిపో స్దానంలో స్దలాలలను బదిలీచెయించి అర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని పట్టణం మధ్యకు తెచ్చినప్పటికి సరైన వసతులు ,రహదారులు కల్పించడంలో విఫలం చెందారు. తెలుగుదేశం పార్టీ నాయకులను ప్రయాణ ప్రాంగణం పై దృష్టిసారించి రహదారి మధ్యలోని డివైడర్ పగుల గొట్టించి ప్రయాణ ప్రాంగణంలోకి రహదారి కల్పించి ప్రమాద ఘంటికలనుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి



**పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కందుకూరు పట్టణానికి సంబంధించిన కళ్యాణ్ నూతన గృహ ప్రవేశం వేడుకల్లో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇండ్ల నరసింహారావు, పుష్పల రామ్మూర్తి, తాడిపత్రి మాలాద్రి రెడ్డి, ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.**

# ప్రతిభావంతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటిఆడిటోరియంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఉపకారణాల కొరకు స్క్రీనింగ్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల ఉపకారణాల స్క్రీనింగ్ క్యాంపు, ఐ క్యాంపు ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక ఆధార్ ను విద్యార్థులకు అందించారు. ఐఐఐటి లో సీటు సాధించిన షేక్ సాబిర్ బాషా అనే



విద్యార్థికి సన్మానం చేశారు. ఒక విద్యార్థినికి వీల్ చైర్ ను అందించారు. ప్రతి ఒక్కరికి ఈ స్క్రీనింగ్ క్యాంపు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసిచైర్మన్ చేకూరి సుబ్బారావు మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# చిప్పకుర్తి శ్రీనివాస్ కు పద్మ చక్ర అవార్డు...



శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా... జైపూర్ మండలం, ఇందారం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారులు, చిత్రకళ ఉపాధ్యాయుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు చిప్పకుర్తి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ హాస్య నటులు, మాజీ మంత్రి వర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా "పద్మ చక్ర - 2025 అవార్డు" ని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో శ్రీనివాస్ కు అందించారు. రాష్ట్రం నలుమూలల నుండి ఎంతో ఉపాధ్యాయులు, చిత్రకారులు, కవులు అనేక రంగాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. చిత్రకళ ఉపాధ్యాయుడిగా, చిత్రకారుడిగా, చైతన్య వంతంగా, మార్గదర్శకంగా బోధిస్తూ ఉపాధ్యాయ వృత్తికి అంకితం అయినా శ్రీనివాస్ కు ఈ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని సంస్థ చైర్మన్ శ్రీనివాస రాజ్ అన్నారు. చిత్రరంగంలో అనేక మంది చిత్రకారులకు ఉపాధి కల్పిస్తూ, తెలుగు సినిమా ఇండస్ట్రీలో అనేక సినిమా లకు పెయింటింగ్ లు చేస్తూ తనదైన శైలి లో పేరు తెచ్చుకున్న శ్రీనివాస్ ను అభినందించారు... శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకి మరింత బలాన్ని, ప్రోత్సాహాన్ని ఇచ్చిందని శ్రీనివాస్ సంస్థ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంచిర్యాల జిల్లా చిత్రకారులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాలకు చెందిన వారు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

# రేగొండ నూతన ఎస్సైగా కే. రాజేష్




రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల నూతన ఎస్సైగా కే .రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ గా విధులు నిర్వహించారు. రేగొండ ఎస్సైగా ఉన్న ఎన్.సందీప్ కుమార్ భూపాలపల్లి విఆర్కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కే. రాజేష్ మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# బురదమయమైన రోడ్లపై నీళ్లలో నాట్లు వేసి మహిళల నిరసన



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్,(శుభోదయం న్యూస్): నూతనంగా ఏర్పడినటువంటి గోరుకొత్తపల్లి మండలంలోని గ్రామాలకు దశాబ్దాల కింద నిర్మించిన తాత్కాలిక రోడ్లు చిన్న వర్షానికి బురద మయంగా మారి ప్రయాణం నరకయాతన అవుతుందని తమ గ్రామాలకు సరైన రోడ్లను నిర్మించాలని ప్రభుత్వ అధికారులను పాలకులను ప్రజలు కోరుతున్నారు.ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు తాత్కాలిక రోడ్లు బురదమయం గుంటలమయం కావడంతో ప్రజలు రైతులు అవస్థలు పడుతున్న సంఘటనలు మండలంలో పలు గ్రామాల్లో తలెత్తాయి. సుల్తాన్పూర్ నుండి వెంకటేశ్వర్ల పల్లెకు వెళ్లే ప్రధాన రహదారి మరియు వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో సూర వాడనుండి స్మశాన వాటిక మీదుగా జెండా కుంట వరకు వెళ్ళవలసిన రోడ్డు మరీ అధ్వానంగా ఉండడం వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన గ్రామాలకు వెళ్లే రోడ్ల స్థితిగతులు మాత్రం మారడం లేదని నేటికీ పలు మారుమూల గ్రామాలకు రోడ్డు కలగానే మిగిలిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న మట్టి రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి బుర మయంగా మారాయి దీంతో ఆ రోడ్లపై ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్లపై అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం రాలేని దుస్థితి నెలకొంది అసలే అద్వానా రోడ్లు ఆపై వర్షకాలం ఇంకేముంది చిన్న చిన్న వానలకి రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మట్టి రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బురద మయంగా మారాయి. దీంతో వాహనాలు ఆ రోడ్లపై ప్రయాణించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఇక పాదచారుల పరిస్థితి మరి అద్వనం కాగా ఆయా గ్రామాలకు ఆంబులెన్స్ లు ఈ రోడ్లపై ప్రయాస లేకుండా ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది కాగా ఇంకా పదుల సంఖ్యలో గ్రామాలు కనీస రోడ్లు వసతికి నోచుకోవడం లేదు రోడ్డు బురద మయంగా మారడం వల్ల గ్రామస్తులు నాట్లతో రోడ్డుపై నాటు వేసి మహిళలు నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డు సౌకర్యం కల్పించండి మహాప్రబో అనే మరో పెట్టుకుంటున్నారు. చేశారు.

# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు మోడం ఉమేష్ గౌడ్, నడిపెల్లి విజన్ రావు



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్ ): రేగొండ మండల కేంద్రంలోని తాళ్ల పెల్లి చింటూ గౌడ్ నాయనమ్మ తాళ్లపల్లి సమ్మక్క ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు కుటుంబాన్ని పరామర్శించారు. యువ నాయకులు చింటు గౌడ్ నాయనమ్మ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారు పరామర్శించి, మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పరామర్శించిన వారిలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు. కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్. మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి. తాళ్లపల్లి ప్రశాంత్ ,యూత్ ప్రెసిడెంట్ మాడగాని నరేష్ గౌడ్. మాడగాని సురేష్ గౌథ్. సారయ్య, మాడగాని సాదయ్య, గుండెబోయిన కనకయ్య. రమణ.చారిలు తదితరులు పాల్గొని పరామర్శించారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి వాసి మక్కల నర్సింగ్ రావుకు పద్మ చక్ర అవార్డు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్ట్ 19: పద్మ చక్ర అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అంజయ్య నగర్ కు చెందిన మక్కల నర్సింగ్ రావు, మాజీ మంత్రివర్యులు, సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా పద్మ చక్ర అవార్డు 2025 అందుకున్నారు. రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, జి.సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో మక్కల నర్సింగ్ రావు సేవలను గుర్తించి తనకు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు మాట్లాడుతూ... కరోనా విపత్కర సమయంలో పేద ప్రజలకు నిత్యావసర వస్తువులతో పాటు, అన్నదానం, అదేవిధంగా సోషల్ సర్వీస్ లో భాగంగా పేద ప్రజలకు వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి ఆపరేషన్లు చేయించిన, తన సోషల్ సర్వీస్ ను గుర్తించి తనకు పద్మ చక్ర అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదవారికి భరోసాగా ఉంటానని తెలిపారు.

## జిల్లా పౌర హక్కుల సంఘం నేత -
# ఎల్కూర్ మహేష్ పై కత్తితో దాడి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్టు 18 : మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన జిల్లా పౌర హక్కుల సంఘం నేత మహేష్ వయసు (50) సంవత్సరాలు. ఈయన స్వంత గ్రామం ఎల్కూర్ లో సోమవారం సాయంత్రం ఓ హెూటల్ దగ్గర టీ తాగి ఇంటికి వస్తున్న సమయంలో అక్కడే మాటు వేసిన గుర్తు తెలియని వ్యక్తి కత్తితో మహేష్ ఛాతిపై,కడుపు భాగాన కత్తితో పొడిచి పరారయ్యాడు.తీవ్ర రక్త స్రావంలో ఉన్న మహేష్ ను గమనించిన ఆయన సన్నిహితులు వెంటనే బైక్ పై కూర్చోబెట్టుకొని గద్వాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.హత్యా ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 19:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం నాడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె జన్మదినం పురస్కరించుకొని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు.లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నైపుణ్యత కలిగిన ఫోటోగ్రాఫర్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని వారికి ప్రోత్సాహకాలు లేక ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ సభ్యులు బన్సీనాయక్ తెలిపారు.సెల్ ఫోన్ రావడంతో ఫోటోగ్రాఫర్ వృత్తికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని,లక్షలాది రూపాయలు పెట్టి కొత్త టెక్నాలజీ కెమెరాలు కొనే స్తోమత లేక ఫోటోగ్రాఫర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు రొయ్యల హరి ప్రసాద్,సంతోష్ రెడ్డి,రామకృష్ణ, నాని రాజ్ కుమార్,బన్సీనాయక్,సర్దార్ నాయక్,స్వామి,బాబు,రాజ్ కుమార్ సాయిరాం,స్వామి,సాయిరాం గౌడ్ శ్రీకాంత్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన
# టిపిసిసి సభ్యులు సుప్రభాత రావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 19:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో నలుగురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను గుర్తించి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సీఎంఆర్ఎఫ్ క్రింద చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ముఖ్యమంత్రి వర్యులకు,ఎమ్మెల్యే రోహిత్ రావుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పార్టీ నాయకులు అల్లాడి వెంకటేష్,చిలుక గంగాధర్,రేవెల్లి వినయ్ సాగర్, చింతల స్వామి,మామిడి సిద్ధరాములు,గడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఐ.వెంకట రాజాగౌడ్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 19:- మెదక్ జిల్లా రామాయంపేట సర్కిల్ పరిధిలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ తెలిపారు.ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు చెరువులు కుంటలు అలుగులు పొంగిపోర్లే పరిస్థితి ఉన్నందున చెరువులు దాటడానికి ఎవరు ప్రయత్నం చేయవద్దన్నారు.దూర ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు క్రాస్ చేస్తుండగా తగు జాగ్రత్తలు తీసుకుని వెళ్లాలన్నారు.చిన్నపిల్లలు చెరువుల వద్దకు వెళ్లి చేపలు పట్టే ప్రయత్నం చేస్తారని అక్కడ నీటిలో జారీ పడి చనిపోయే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయి ప్రమాదం ఉన్నందున వారు సురక్షిత ప్రాంతాలలో నివసించాలని తెలిపారు.ఈ వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు ఎర్తింగ్ రావడం జరుగుతుందని,ఈదురు గాలులతో విద్యుత్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉంటుందని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ స్థంబాలు తాకకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని లేని యెడల రావద్దని తెలిపారు.అత్యవసర సమయాల్లో ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 19:- భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ను నర్సాపూర్ పట్టణంలోని అయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు.జంగంపల్లి శంకర్ గౌడ్,పాపన్నపేట మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి కలవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారు మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీని స్థానిక సంస్థాగత ఎన్నికల్లో మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు.

## చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి
# చీరాల కేంద్ర జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా చీరాల మసీదు సెంటర్లో బాపట్ల జిల్లాను దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జిల్లాగా పేరు మార్చాలని అదేవిధంగా చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చీరాల కేంద్ర జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఆగస్టు 29వ తారీఖున బాపట్ల కలెక్టర్ ఆఫీస్ నందు అర్జీలు స్వీకరించడానికి జిల్లాల పునర్విభజన మంత్రుల సంఘం రానున్నది కావున చీరాలను జిల్లా కేంద్రంగా చేస్తూ బాపట్ల జిల్లాకు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలి అనేటటువంటి నినాదంతో చీరాలలో ఉండేటువంటి అన్ని రాజకీయ పార్టీలు మరియు వ్యాపార సంఘాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంఘాలు మరియు వివిధ రకాల సంఘల నాయకులందరూ కలిసి వచ్చి 29వ తారీఖున కలెక్టర్ ఆఫీసులో చీరాల ఆకాంక్షను అర్జీల రూపంలో తెలియ పరచవలసిన గా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, ప్రజా సంఘ నాయకులు మేడ వెంకట్రావు, శీలం రవి, జనసేన నాయకులు శివప్రసాద్ , బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు జిలానీ, నాయి బ్రాహ్మణ సేవ సంఘ నాయకులు సత్యనారాయణ వెంకటస్వామి ,సత్యం , ఎస్ సి సెల్ నాయకులు చిట్టి బాబు ,సీనియర్ సిటిజన్ నాయకులు హరి హరరావు, రామారావు, రైతు సంఘ నాయకులు , వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందొచ్చు మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి



ఆమడగూరు, శుభోదయం న్యూస్ : రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మహమ్మాదాబాద్ సచివాలయంలో జిల్లా వనరుల కేంద్రంన వ్యవసాయ అధికారి చైతన్య, మండల వ్యవసాయ అధికారి వెంకటరమణా చారి రైతులకు శిక్షనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వేరుశెనగ, మొక్కజొన్న, సజ్జ, ఇతర పంటలలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు, వేరుశెనగ లో 45 తర్వాత జిప్సం వేయడం వలన గింజ నాణ్యత, నూనె శాతం పెంచవచ్చున్నారు. అలాగే సూక్ష్మ ధాతులోపం నుండి అరికట్టవచ్చున్నారు. వర్షాలు పడుతున్నందు వల్ల లద్దెపురుగు తాకిడి ఎక్కువగా ఉంటుంది కనుక పురుగు నివారణకు నోవాలిరాన్, లంబ్డాసైహేలోత్రిన్,



బెంజోట్ వంటి మందులు పిచికారీ చేసి నివారించవచ్చు, మొక్కజొన్న లో కత్తే ర పురుగు వలన దిగుబడి పై ఎక్కువగా ప్రభావం చూపుతుందన్నారు. ఈ పురుగు నివారణకు ఫోరేట్ గుళికలు లేదా బెండోజ్ అనే మందును మొక్కల సుడిలో వేసి నివారిచవచ్చు చెప్పారు, రైతులు ముఖ్యం గా ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేయడం వలన పురుగులు, తెగుళ్లు కొంతవరకు అరికట్ట వచ్చున్నారు. అలాగే నెల కూడ సారవంతం అవుతుంది అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో రైతులు, రైతుసేవకేంద్రం సిబ్బంది, ఏఈ ఓ, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ పరుగులు - లంక ప్రజలకు హెచ్చరికలు



విజయవాడ : పైనుండి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు.మంగళవారం మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. " కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దు " అని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## స్త్రీ శక్తి పథకం..మరో గుడ్‌న్యూస్ చెప్పిన ఏపీ సర్కార్



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు మరో శుభవార్త చెప్పింది. ఉచిత బస్సు ప్రయాణంలో ఘాట్ రూట్లలో కూడా స్త్రీ శక్తి పథకం వర్తింపునకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. కాగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా బస్సులు ప్రయాణికులతో నిండిపోయాయి. ఈ పథకం వల్ల బస్సుల్లో రద్దీ బాగా పెరిగింది. సోమవారం ఒక్క రోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు జరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జీరో ఫేర్ టికెట్ ద్వారా మహిళలకు రూ.7 కోట్లకు పైగా ఆదా అయినట్లు తెలిపింది. 4 రోజుల్లో 47 లక్షల మంది ప్రయాణం..రూ.19 కోట్ల లబ్ది చేకూరినట్లు తెలిపింది. కాగా ఉచిత ప్రయాణానికి గుర్తింపు కార్డు సాఫ్ట్ కాపీ చూపినా ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ఆర్టీసీ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. తమ ఆధార్ కార్డును డిజిలాకర్‌లో చూపిస్తే ఉచితంగా ప్రయాణించడానికి అనుమతిస్తారు. గుర్తింపు కార్డు సాఫ్ట్ కాపీ చూపినా బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ఓకే చెబుతారు. ఘాట్ రూట్లలో కూడా పథకం వర్తింపజేయాలని సూచించారు చంద్రబాబు.

## హీరో విజయ్ ధీమా..
## అసెంబ్లీ ఎన్నికల్లో విజయం మాదే..



చెన్నై: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తమదేనని టీవీకే అధ్యక్షుడు, సినీ హీరో విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ప్రజలతో కలిసిపోయి, వారితో మమేకమైన పార్టీగా వచ్చే ఎన్నికల్లో నిరూపించబోతున్నట్టు విజయ్ వెల్లడించారు. మన లక్ష్యాన్ని చేరుకునేందుకు, మన కలల్ని నెరవేర్చుకునేందుకు కొన్ని నెలల సమయం మాత్రమే ఉందన్నారు. 1967, 1977లో వచ్చిన ఎన్నికల ఫలితాలను మళ్లీ 2026లో చూడబోతున్నామని వెల్లడించారు. మహా ప్రజాశక్తిగా ఉన్న మీరంతా కలిసి ఈ కలను నెరవేర్చబోతున్నట్టు పేర్కొన్నారు. 'తమిళ ప్రజలను ప్రాణానికి ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు. వచ్చే ఎన్నికల్లో మన పార్టీ విజయం కోసం అభిమానులు, యువతీ యువకులు, మహిళలు, పురుషులు, వృద్ధులు ఇలా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి' అని పిలుపునిచ్చారు. కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మనసాక్షి ఉన్న ప్రజాపాలన అందిస్తామని, ఇందుకోసం అధికార లక్ష్యం దిశగా పయనిస్తామని, వచ్చే ఎన్నికల్లో తమిళ గడ్డపై సరికొత్త ఫలితాన్ని చూపించడం ఖాయమన్నారు. ఎన్నికలు అనే రాజకీయ యుద్ధంలో గెలుస్తామని, అంతా మంచే జరుగుతుందని, విజయం తథ్యమని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

## సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు కోరిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీకి దిగిన సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రధాని మోదీ కోరారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.. సీపీ రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రతిపక్షాలతో సహా అన్ని పార్టీలకు ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరైన సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ ఎంపీలు, ఫ్లోర్ లీడర్లు స్వాగతించారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఎన్డీఏ తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధానమంత్రి మోదీ.. సీపీ రాధాకృష్ణన్ పరిచయం చేశారు. ఎన్డీఏతో పాటు అన్ని పార్టీల ఎంపీలు ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఎన్డీఏ నిర్ణయించిన అభ్యర్థికి ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 'ఉపరాష్ట్రపతి ఎన్నికలో తాము రాధాకృష్ణన్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలనుకుంటున్నాం. ఇది మన ప్రజాస్వామ్యానికి, మన దేశానికి, రాజ్యసభను నడపడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని' ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఆ ఒక్కటీ నేర్చుకుంటే.. ఏఐతో నో రిస్క్!



నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు..

### కాలం చెల్లని నైపుణ్యం..

న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనస్సులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు.

### అతిగా టెక్నాలజీపై ఆధారపడవద్దు!

నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు.

### మనిషిలా ఆలోచించలేని రంగాలు..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే. వీరు ప్రతికూల సమయాల్లో వ్యూహాత్మకంగా ఆలోచించి పరిస్థితికి తగినట్టుగా క్లిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అలా కాదు. అది కేవలం డేటాను మాత్రమే విశ్లేషిస్తుంది. మనిషిలాగా దూరదృష్టితో ఆలోచించలేదు. ఇలా ఎన్నో రంగాలు ఏఐ మనుషులను రిప్లేస్ చేయలేనివి ఎన్నో ఉన్నాయి.

### ఫండమెంటల్స్‌పై పట్టు సాధించాలి!

ఏఐ శక్తిసామర్థ్యాలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ఫౌండేషనల్ కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు ఇప్పటికీ చాలా కీలకం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోడింగ్‌లో సహాయం చేయగలిగినప్పటికీ.. అది ఇప్పటికీ లాజికల్‌గా ఆలోచించే, నిర్మాణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించే సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడుతుంది. కాబట్టి మీరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయితే నిజమైన ఫండమెంటల్స్‌పై పట్టు సాధించమని సత్య నాదెళ్ల సందేశం ఇచ్చారు. కాకపోతే ఏఐతో మనం చేసే పని విధానం మారుతుంది. ఇప్పటివరకు మనం కోడ్ రాశాం. ఏఐతో ఆ అవసరం ఉండకపోవచ్చు. మనమందరం మరింత సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌లుగా మారబోతుండవచ్చు అని వివరించారు. ప్రపంచంలో ఎన్ని నూతన సాంకేతికలు వచ్చినా, మనుషులు మాత్రమే చేయగలిగిన రంగాలు ఎన్నో ఉన్నా యి. కాబట్టి నిరుద్యోగులు నిరాశ చెందకుండా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులు నేర్చుకుంటే ఏఐ రిప్లేస్ చేయలేని ఉద్యోగాలలో సెటిల్ కావొచ్చు!

## తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285%లా%ను సవరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేష న్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయిం చింది. అయితే ఈ ప్రయత్నం రాజకీ యంగా ఆకర్షణీయమైనప్పటికీ, రాజ్యాంగబద్ధమైన పరిమితులు, సుప్రీంకోర్టు తీర్పులు, గత అనుభవాలు దీని చట్టపరమైన బలాన్ని సందేహాస్ప దంగా చేస్తున్నాయి. ఈ వ్యాసం బీసీ రిజర్వేషన్ల చరిత్ర, రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులు, తెలంగాణ జనాభా డేటా, తమిళనాడు మోడల్‌ను పరిశీలిస్తూ, సామాజిక న్యాయం కోసం సాధ్యమైన మార్గాలను సమగ్రంగా విశ్లేషిస్తుంది.

### చారిత్రక నేపథ్యం..

భారత రాజ్యాంగం ఆర్టికల్ 38 ప్రకారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలి. ఆర్టికల్ 15(4), 16(4)లు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించే అధికారాన్ని రాష్ట్రాలకు ఇస్తాయి. అయితే, బీసీ రిజర్వేషన్ల చట్టపరమైన ప్రయాణం అనేక సవాళ్లను ఎదు ర్కొంది. మొదటగా చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు (1951), ఈ కేసులో తమిళనాడులో బీసీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు చెల్లవని తేల్చింది. దీనివల్ల ఆర్టికల్ 15(4)ను చేర్చేందుకు మొదటి రాజ్యాంగ సవరణ జరిగింది. ఇక అనంతరామన్ కమిషన్ (1970), బీసీలకు రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయ ఆధారాలను సిఫారసు చేసింది. అలాగే ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) ప్రకారం, రిజర్వేషన్లు 50 శాతం సీలింగ్‌ను మించకూడదని, కులాన్ని బీసీల గుర్తింపుకు ప్రధాన ఆధారంగా పరిగణించ వచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కృష్ణమూర్తి కేసు (2010) ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లకు 'ట్రిపుల్ టెస్ట్' (సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటా, 50% సీలింగ్) నిబంధనను పేర్కొంది. జై శ్రీలక్ష్మణరావు పాటిల్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ మహా రాష్ట్ర (2021) ప్రకారం మహారాష్ట్రలో మరాఠాలకు 16 శాతం రిజర్వేషన్ 50% సీలింగ్‌ను మించినందున రద్దు చేయబడింది. మహారాష్ట్ర స్థానికసంస్థల కేసు (2021) 27 శాతం బీసీ రిజర్వేషన్ కూడా సీలింగ్‌ను మించినందున కొట్టివేయబడింది.

### లేటైతే వీరికే ఎక్కువ నష్టం!

ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పచగా ఇచ్చిన హామి మేరకు 42 శాతం రిజర్వేషన్‌కు సవరణ ప్రయత్నం జరుగుతోంది, కానీ ఇది చట్టపరమైన సమీక్షలో నిలబడే అవకాశం తక్కువ. ఎందు కంటే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే పూర్తి చేసినప్పటికీ, డేటా బయట పెట్టలేదు. రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. అయితే, ఈ కుల గణన డేటా బహిర్గతం కాకపోవడం వల్ల, అత్యంత వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను గుర్తించడం కష్టం. అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్, ఎస్సీ (15.45%), ఎస్టీ (9.34%) రిజర్వేషన్లతో కలిపితే 66.79%కు చేరుతుంది, ఇది 50% సీలింగ్‌ను మించుతుంది. డేటా విడుదల చేయకపోవడంతో శాస్త్రీయ ఆధారాలు లేవని ఈ రిజర్వేషన్ చట్టపరమైన సమీక్షలో రద్దయ్యే ప్రమాదం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు 12,900 గ్రామ పంచాయతీలకు పరిమితం. కానీ ప్రభుత్వం 2026 నాటికి లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటన చేసింది. ఆ లోపు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకపోతే బీసీలు తీవ్ర నష్టం చవి చూస్తారు. విద్య, ఉద్యోగ రంగాల్లో వేలాది బీసీలు అవకాశాలను కోల్పోతారు.

### తమిళనాడు మోడల్ అమలు కావాలంటే..

తమిళనాడు 69 శాతం రిజర్వేషన్‌ను (ఎస్సీ18%, ఎస్టీ1%, బీసీ 50%) అమలు చేస్తోంది, ఇది 50% సీలింగ్‌ను అధిగమించింది. ఈ విజయం వెనుక కారణాలు.. అంబ శంకర్ కమిషన్ (1980). ఆ కమిషన్ నివేదిక ప్రకారం ఎం.జి. రామచంద్రన్ బీసీ రిజర్వేషన్‌ను 31% నుండి 50%కి పెంచారు. అగ్రకులాల నిరసనలు, సుప్రీంకోర్టు పిటిషన్ల తర్వాత, అంబశంకర్ కమిషన్ శాస్త్రీయ డేటాతో రిజర్వే షన్‌ను సమర్థించింది. ఇక జయలలిత చొరవతో ఆ రాష్ట్రంలో రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. దీనివల్ల సుప్రీంకోర్టు సమీక్ష నుండి రక్షణ లభించింది. తెలంగాణలోనూ తమిళనాడు మాదిరిగా 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే కుల గణన డేటాను బహిర్గతం చేసి, అత్యంత వెనుకబడిన కులాల స్థితిగతులను శాస్త్రీయంగా నిర్ధారించాలి. అలాగే అంబ శంకర్ కమిషన్ తరహాలో రిజర్వేషన్‌ను సమర్థించే స్వతంత్ర కమిషన్ నివేదికను సిద్ధం చేయాలి. రాజకీయ వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమైక్యతను ప్రదర్శించి అఖిలపక్ష సమావేశం బీఆర్ఎస్, బీజేపీతో సహా అన్ని పార్టీల మద్దతును సమీకరించి, ఏకాభిప్రాయం కుదర్చాలి. అన్నీ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి ఈ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చొరవ తీసుకోవాలి. బీసీ సమాజం అప్రమత్తంగా ఉండి, రాజ్యాంగ బద్ధమైన ఉద్యమం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించాలి.

## అన్నదాతలకు ఎరువుల కరువు




ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం 'డబుల్ ఇంజిన్' సర్కార్ తలకెత్తుకున్న విధానాల తాలూకు దుష్పరిణామం. ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను దిగ్గోసి, తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను లంకించుకుంది. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించింది. గతేడాది అమ్మకాలపై పది శాతం కేటాయింపులు కత్తిరించింది. మన రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రంలో, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ అని పరవశించిపోతున్న టిడిపి కూటమి కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా తలాడించింది. ఎ.పి.కి చెందిన కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగలేదు. అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాననే జనసేన అధినేత, డిప్యూటి సిఎం పవన్ నోరు మెదపలేదు. వ్యవసాయ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు చోద్యంచూస్తూ తమది 'మంచి ప్రభుత్వం' అనడం సుతరాం నప్పదు. ఏటికేడు ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్న విషయం తెలియనిది కాదు. ఆ మేరకు కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం డిబిటి లెక్కలతో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. పిఎసిఎస్‌లు, ఇతర ప్రభుత్వ సంస్థలకు చేరిన ఎరువులు స్థానిక అధికార కూటమి నేతల అదుపులోకి వెళుతున్నాయి. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి రాష్ట్రానికి అవసరమైన ఎరువులను సాధించడమే సమస్యకు పరిష్కారం. శాస్త్రీయంగా రుజువుకాని, రైతులు ఇష్టపడని నానో ఎరువులను తిరస్కరించాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. సన్నద్ధతే ఎరువుల వెతల నుంచి అన్నదాతలకు ఉపశమనం.



## ఇది సాకారమైతే ఇండో పసిఫిక్ ప్రాంతంలో అమెరికా ఆధిపత్యానికి చెక్!

### ఈ సవాళ్లు కొత్త దారులు తెరుస్తాయి!




**న్యూఢిల్లీ,:** భారత ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌ను శాసించాలి. అధిక నాణ్యత, తక్కువ ధరే మన బలం' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై విధించిన ట్యారిఫ్‌లను దృష్టిలో పెట్టుకుని ప్రధాని ఈ పిలుపునిచ్చారని వేరే చెప్పాల్సిన అవ సరం లేదు. ఏ దేశమైనా వేరే దేశం నుంచి వస్తు సేవలను దిగుమతి చేసుకుంటుందంటే అర్థం అవి దానికి అవసరమనే కదా! అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏదో భారత్ తన మీద ఆధారపడి ఉందన్నట్లుగా వ్యవహ రిస్తున్నారు. భారతదేశ ఉత్పత్తుల్ని దయతలిచి దిగుమతి చేసుకుంటున్నట్లుగా సుంకాలను విధిస్తున్నారు. అమెరికాకు భారత్ ఎగు మతి చేసే వస్తువులు, సేవల మొత్తం సుమారు 87 బిలియన్ డాలర్లు. ఇది భారత్ మొత్తం ఎగుమతులలో 18% వాటా. ఈ ఏడాది చివరి నాటికి సుమారు 90-100 బిలియన్ డాలర్ల విలువైన వస్తు సేవల ఎగుమతి ఉండవచ్చనేది విశ్లేషకుల అంచనా. సుంకాల వల్ల ఈ ఎగుమతులన్నీ ఆగిపోతాయా అంటే కాదనే చెప్పవచ్చు. భారత్ అతి తక్కువ ధరలకు, నాణ్యమైన వస్తువుల్ని సరఫరాచేస్తోంది. ఉదాహరణకు ఫార్మాస్యూటికల్ రంగం దాదాపు 8 బిలి యన్ డాలర్ల విలువైన పేటెంట్ లేని ఔషధ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేస్తోంది. ఫార్మా ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి కాక పోతే అక్కడి ప్రజలే ఇబ్బంది పడతారు. అలాగని పూర్తిగా మనకు ఇబ్బంది ఉండదా అంటే... ట్యారిఫ్‌ల వల్ల అమెరికా ప్రజలు వస్తువులు కొనలేక వినియోగం తగ్గించుకుంటారు. ఆ ప్రభావం మన మీద పడుతుంది. భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో పైపైకి ఎగబాకుతుండటాన్ని ప్రపంచం గుర్తిస్తోంది. ఇప్పటివరకూ ఇండో - పసిఫిక్ ప్రాంతంలో అమెరికా, దాని మిత్ర దేశాలు గణనీయమైన ప్రభావాన్ని కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుతం భారత్ తన చర్యల ద్వారా స్వీయ ముద్ర వేస్తోంది. తైవాన్‌తో వాణిజ్య ఒప్పందం, ఫిలిప్పీన్స్‌తో మిసైల్స్ సరఫరా ఒప్పందం, జపాన్‌తో టెక్నాలజీ సరఫరాకుసంబంధించిన ఒడంబడిక, వియత్నాంతో సైనిక సహకారం, ఇండో నేషియాతో సముద్ర భద్రత వంటి వాటిపై ఒప్పందాలు కుదుర్చు కుంది. అంతటితో ఆగడం లేదు. రష్యా ప్రతిపాదించిన రష్యా-ఇండియా-చైనా (ఆర్ఐసీ) ప్రతిపాదన మరోసారి తెరమీదికివచ్చింది. ఇది సాకారమైతే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా ఆధిపత్యానికి పూర్తిగా గండికొట్టేయ వచ్చు. నిజానికి ట్రంప్ సుంకాలు విధించింది భారత్‌పై కాదు. అమెరికా ప్రజలపై! 2025లో అన్ని సుంకాల వల్ల సగటు అమెరికా కుటుంబానికి సంవత్సరానికి 3,800 డాలర్ల నష్టం ఏర్పడుతుందని అంటున్నారు. ట్రంప్ లాంటి వాళ్లు ట్యారిఫ్‌లు ఎంత ఎక్కువ వేసినా భారత్‌కు ఇబ్బంది తాత్కాలికమే అవుతుంది. కొత్త మార్కెట్లు భారతీయ వ్యాపారులకు అందుబాటులోకి వస్తాయి. ఈ సవాళ్లు భారతదేశానికి ఎగుమతులను మెరుగుపరచడానికీ, భౌగోళికంగా వైవిధ్యభరితమైన మార్కెట్లను అన్వేషించడానికీ అవకాశం ఇస్తాయని మార్కెట్ వర్గాలంటున్నాయి. ట్రంప్ ట్యారిఫ్‌లు స్వదేశీ ఉత్పత్తులపై దృష్టి పెట్టేందుకు భారతదేశానికి అవకాశం కల్పిస్తాయి.

## ముంబై మహానగరంలో రెడ్ అలెర్ట్ .. ఎందుకో తెలుసా?



**న్యూఢిల్లీ,:** ముంబై మహానగరంలో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఆ నగరాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలతో మహానగరం స్తంభించిపోయింది. అనేక ప్రాంతాలు నీటమునిగి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) మంగళవారం రెడ్ అలర్ట్ జారీ చేయడంతో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అప్రమత్తమైంది. నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు మంగళవారం సెలవు ప్రకటించింది. సోమవారం కురిసిన వర్షాలకు ముంబైలోని పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల చెట్లు కూలిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విమానాశ్రయానికి వెళ్లే దారుల్లో నీరు చేరడంతో, ప్రయాణికులు ముందుగానే బయలుదేరాలని ఇండిగో ఎయిర్ లైన్స్ సూచించింది. మరోవైపు, ఈ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ముంబైలో జరిగిన వేర్వేరు విషాద ఘటనలు తీవ్ర ఆవేదనకు గురిచేశాయి. గోద్రెజ్ బాగ్ అపార్టుమెంట్ గోడ కూలి సతీష్ టిర్కే (35) అనే వాచ్‌మన్ ప్రాణాలు కోల్పోయాడు. వాల్మీకి నగరులో ఓ వ్యక్తి డ్రైనేజీలో కొట్టుకుపోగా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అతని కోసం గాలిస్తున్నాయి. మరో దారుణ ఘటనలో, పాఠశాల నుంచి కుమారుడిని తీసుకుని వస్తున్న యులోజియస్ సెల్వరాజ్ (40) అనే మహిళ, ఆమె ఏడేళ్ల కుమారుడు ఆంటోనీ బెస్ట్ బస్సు ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. కేవలం 81 గంటల వ్యవధిలోనే ముంబైలో 550 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది దాదాపు ఆగస్టు నెల సగటు వర్షపాతంతో సమానం కావడం గమనార్హం. నగరానికి తాగునీరు అందించే ఏడు సరస్సులలో ఒకటైన విరార్ సరస్సు సోమవారం మధ్యాహ్నం నిండి పొంగిపొర్లింది. రత్నగిరి, రాయగడ్, హింగోలి జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఫడ్నవీస్ ఆదేశించారు.

## మెగా డీఎస్సీ నియామకాల పై తాజా నిర్ణయం, ఇక..!!




**అమరావతి,:** మెగా డీఎస్సీ 2025 పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈ పోస్టుల భర్తీ పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ పైన నిర్ణయం తీసుకున్నారు. పరీక్షల నిర్వహణ.. కీ విడుదల పూర్తయింది. ఇక, మిగిలిన ప్రక్రియ పూర్తి చేసి నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా కీలక ప్రక్రియకు శ్రీకారం చుడుతోంది. మెగా డీఎస్సీకి సంబంధించి అభ్యర్థుల మెరిట్ లిస్టు రేపు విడుదల అయ్యే అవకాశం ఉంది. ఏపీలో మెగా డీఎస్సీ-2025కు సంబంధించిన అభ్యర్థుల కీలక జాబితా రేపు (బుధవారం) రిలీజ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే టెట్ మార్కుల సవరణపై పలుమార్లు అభ్యంతరాలు స్వీకరించిన పాఠశాల విద్యాశాఖ.. క్రీడల కోటాకు సంబంధించిన జాబితా కూడా రావడంతో సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితాలను విడుదల చేయాలని నిర్ణయించింది. సర్టిఫికెట్ల ఎంపిక జాబితా అంటే దాదాపుగా ఉద్యోగాలు పొందిన వారి జాబితాగానే భావించాలి. 16,347 పోస్టులు భర్తీ చేస్తుండగా, అంతే సంఖ్యలో అభ్యర్థులను సర్టిఫికెట్ల పరిశీలనకు పిలవనున్నారు. వారిలో ఎవరివైనా సర్టిఫికెట్లు సక్రమంగా లేకపోతే, ఆ సంఖ్యకు సమానంగా తర్వాత మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థులను పిలుస్తారు. ఈ మేరకు 16,347 మంది సర్టిఫికెట్ల పరిశీలన పూర్తిచేసిన తర్వాత ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు. అయితే, బుధవారం విడుదలయ్యే సర్టిఫికెట్ల పరిశీలన జాబితాలతోనే ఎవరు ఉద్యోగాలు ఎంపికయ్యారనే విషయంపై స్పష్టత వస్తుంది. కానీ.. అధికారులు మాత్రం ఇది సర్టిఫికెట్ల పరిశీలన జాబితా మాత్రమేనని, తుది జాబితా తర్వాత విడుదల చేస్తామని చెబుతున్నారు. జిల్లాల వారీగా లిస్టులు ప్రకటించి, సర్టిఫికెట్ల పరిశీలనకు అభ్యర్థులకు కాల్ లెటర్స్ పంపనున్నారు. సెప్టెంబర్ నెల మొదటి వారంలో జాబితాలను సిద్ధం చేసి, రెండో వారంలో పోస్టింగ్‌లు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కార్యాచరణ ప్రారంభించారు.

# జీఎస్టీ కొత్త రూపు




ఎనిమిదేళ్ల క్రితం అమల్లోకొచ్చిన సరుకులు, సేవల పన్ను (జీఎస్టీ) ఎట్టకేలకు వచ్చే దీపావళి నాటికి కొత్త రూపాన్ని సంతరించుకోబోతోంది. మొన్న శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట బురుజుపై నుంచి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ చల్లని కబురందించారు. 2016లో లోక్‌సభ 122వ రాజ్యాంగ సవరణను ఆమోదించి జీఎస్టీకి మార్గం సుగమం చేయటానికి ముందు పదిహేనేళ్లపాటు ఈ ఏకీకృత పన్నుల వ్యవస్థపై చర్చోపచర్చలు జరిగాయి. రాష్ట్రాలను ఒప్పించేందుకు అంతకు ముందున్న ఎన్డీయే సర్కారు, తర్వాత వచ్చిన యూపీఏ ప్రభుత్వం ఎడతెగని ప్రయత్నాలు చేశాయి. కానీ ఏకాభిప్రాయం కుదరలేదు. చివరకు 2017లో అమల్లోకి వచ్చినప్పుడు సైతం విపక్ష రాష్ట్రాలు రుసరుసలుపోయాయి. ఇంత పెద్ద సంస్కరణలో తన పాత్ర ఘనం అని చెప్పుకోవటానికైనా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగే ఉత్సవానికి వెళ్లాలని కాంగ్రెస్ అనుకుంది. కానీ చివరకు ముఖం చాటేసింది. జీఎస్టీ విషయంలో వివిధ వర్గాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోలేదని, చిన్న వ్యాపారులూ వర్త కులూ దీనివల్ల అగచాట్లు పడతారని కారణాలుగా చూపింది. వామపక్షాలు సరేసరి. నిజాలు నిష్ఠూరంగానే ఉంటాయి. జీఎస్టీ రాకతో కేంద్రం విధిస్తున్న ఏడెనిమిది రకాల పన్నులు రద్దుకావటంతో పాటు రాష్ట్రాలు విధించే రకరకాల పన్నులకు స్వస్తి చెబుతామని, పన్ను వసూళ్లను హేతుబద్ధీకరిస్తామని అప్పట్లో ప్రకటించారు. ఇందువల్ల ఆదాయం కోల్పోతామన్న రాష్ట్రాల ఆందోళనను ఉపశమింపజేసేందుకు అయిదేళ్లపాటు ఆ లోటును పూడుస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. కానీ ఆచరణలో సమస్యలెలా వస్తాయో తెలియాలంటే ఇటీవల కర్ణాటకలో చిన్న వ్యాపారులు పడిన అగచాట్లను ప్రస్తావించుకోవాలి. వివిధ రకరకాల యాప్‌ల ద్వారా వినియోగ దారుల నుంచి చెల్లింపులు స్వీకరిస్తున్న తోపుడు బండి వ్యాపారులనూ, వీధుల్లో చిన్నా చితకా దుకాణాలు నడుపుకునేవారినీ లక్ష్యంగా చేసుకుని జీఎస్టీ నిబంధనలు ఉల్లంఘించారంటూ అక్కడి వాణిజ్య పన్నుల విభాగం 13,000 నోటీసులు జారీచేసింది. వీటికి ఏం జవాబివ్వాలో, ఎవరిని ఆశ్రయించాలో కూడా తెలియక, అందుకయ్యే ఖర్చు భరించలేక చాలామంది నగదు చెల్లించాలని వినియోగదారుల్ని కోరటం మొదలుపెట్టారు. వాజపేయి హయాంలో నాటి ఆర్థిక మంత్రి జశ్వంత్‌సింగ్‌కు సలహాదారుగా వ్యవహరించిన విజయ్ కేల్కర్ ఈ జీఎస్టీ ఆలోచనకు ఆద్యుడు. ఆయన ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ పలు దేశాల పన్ను వ్యవస్థలను అధ్యయనం చేసి దీన్ని రూపొందించింది. మధ్యతరగతి, అట్టడుగువర్గాలవారు పన్నుపోటు నుంచి ఉపశమనం పొందుతారని చెప్పింది. కానీ జరిగిందంతా వేరు. పరోక్ష పన్నులు చెల్లించేవారి నుంచి మరింత పిండుకోవడానికే జీఎస్టీ తీసుకొస్తున్నారని, ప్రత్యక్ష పన్నుల జోలికి వెళ్లాలన్న ఆలోచనే కేంద్రం చేయటం లేదని విమర్శలొచ్చాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ. 11.7 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లుండగా ఇప్పుడది దాదాపు రెట్టింప యింది. సగటున ప్రతి నెలా రూ. 2 లక్షల కోట్ల ఆదాయం వస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ సాధారణ వర్గాల అవస్థలు అంతకంతా పెరిగాయి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలు, ఇంకా ఆ దిగువనుండేవారూ జీఎస్టీ కింద దాఖలు చేయాల్సిన రకరకాల పత్రాలు, వివాదాలు, ప్రభుత్వం నుంచి వెనక్కు రావలసిన సొమ్ము కోసం పడి గాపులు... వీటన్నిటితో విసిగిపోయారు. ఈ సంక్లిష్ట వ్యవస్థను సంతృప్తిపరిచే మార్గం దొరక్క అల్లాడిపోయారు. ఈ ప్రత్యక్ష పన్నుల వ్యవస్థ ద్వారా వసూళ్లు భారీగా పెరుగుతుంటే, ప్రత్యక్ష పన్నులు చెల్లించే కార్పొరేట్‌ల నుంచి రావాల్సిన ఆదాయం పడిపోవటం ఒక వైచిత్రి. 2023 - 24లో వివిధ రకాల ప్రోత్సాహాల కింద దాదాపు లక్ష కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇచ్చామని ఇటీవల పార్లమెంటుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. జీఎస్టీ సరికొత్త రూపంలో రాబోవటం అన్ని వర్గాలకూ శుభవార్త. ప్రస్తుతం 5, 12, 18, 28 శాతాలుగా ఉన్న నాలుగు స్లాబ్‌ల స్థానంలో ఇకపై రెండే... 5, 18 శాతాలు ఉంటాయని కేంద్రం చెబుతోంది. లగ్జరీ కార్ల వంటి విలాస వస్తువుల పైనా... పొగాకు, పాన్‌మసాలా, ఆన్‌లైన్ గేమింగ్ వంటి హానికారకాల పైనా మాత్రం 40 శాతం వరకూ ఉంటుంది. జీఎస్టీ వసూళ్లు స్థిరత్వంలో పడటం వల్ల సాధారణ ప్రజానీకాన్ని పన్నుపోటు నుంచి తప్పించాలని భావించినట్టు కనబడుతున్నా, ఇంతకాలమూ ఈ పరిధిలో లేని మద్యం, ఇంధనం వంటివాటిని చేర్చబోతున్నారని అంటున్నారు. సహజంగానే దీనిపై రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం లేకపోలేదు. ఏదేమైనా ప్రపంచమంతటా ఒకరకమైన మాంద్యం అలుముకున్న వర్తమానంలో జీఎస్టీ సంస్కరణలు మన ఆర్థికవ్యవస్థకు ఊతాన్నివ్వగలవనీ, ఈ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలూ చాలావరకూ తగ్గుతాయనీ ఆశించాలి.

# పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల సంగతేంటి?



అజ్ఞానపు తిమిరాలను తొలగించి విజ్ఞానపు వెలుగులు నింపాల్సిన పాఠశాలలు అంధకారంలో మగ్గుతున్నాయి నేడు. కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన అధ్యయనంలో తెలంగాణ రాష్ట్రంలో ఐదువేల పైచిలుకు బడులు కరెంటు సౌకర్యం లేక చీకట్లో కొట్టుమిట్టాడుతున్నాయని గణంకాలు చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి 50కి పైగా విద్యార్థులు ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఐదు చొప్పున కంప్యూటర్లు ఏర్పాటుచేసి ఏఐ బోధనతో విద్యార్థులకు పాఠాలు చెప్పాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. నిర్ణయం మంచిదే దానివలన విద్యార్థులలో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు గణనీయంగా పెరుగుతాయని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్న మాట వాస్తవమే. కానీ, ఇవన్ని జరగాలంటే ముందు ఆయా బడులకు కరెంట్ సౌకర్యం ఉండాలి. అదే లేనప్పుడు ఎన్ని హంగులున్నా అవి అక్కరకు రావు. ప్రభుత్వ పాఠశాలలకు నిర్వహణ నిధులు ఇప్పటివరకు మంజూరు చేయలేదు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచినా వాటి ఊసేలేదు. సర్కారు బడులను బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఇబ్బందుల మధ్య బడులు కొనసాగు తున్నాయి. బడుల ప్రారంభానికి రావాల్సిన నిధులను ఆలస్యంగా కేటాయిస్తుండగా చేస్తుండగా చేసేదేమి లేక ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సొంతంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి దాపరిస్తోంది. ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య' అంటారు నెల్సన్ మండేలా. సమాజ పురోగమనంలో విద్య యొక్క కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ప్రభుత్వ పాఠశాల అంటేనే చిన్నచూపు. ఉన్నతమైన చదువులు చదవాలంటే కార్పోరేట్ పాఠశాలలు, కాలేజీలే మేలన్న అపోహతో కొందరు ఎల్‌కేజీ నుంచే లక్షలు ఖర్చు చేసి ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకో వడమే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతుండటం అందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక విద్యను అందిస్తూ ఏఐతో సరికొత్త ఒరవడిని సృష్టించడం సంతో షమే. కానీ, ఇది కొన్ని పాఠశాలలకే పరిమితం అవుతుంది. మిగతా పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల సంగతేంటి? విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో నిండిన పరిసరాలు, పాములు, తేళ్లు, విష పురుగులు, అపరిశుభ్రంగా మారిన టాయిలెట్లతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే ఇది వర్షాకాలం. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఇలాంటి తరుణంలో పాఠశాలలకు, గురుకులాలకు కరెంటు లేకపోతే విద్యార్థులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం.. ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నిత్యకృత్యం అవుతున్నాయి. అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేవు. ప్రధానంగా తాగునీరుతోపాటు వాడుక నీటికి సైతం కటకట ఉండడం, కనీసం స్నానాలు చేసేందుకు వీల్లేకపోవడంతో మరి ముఖ్యంగా విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. భారతదేశంలో మితవాద ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం జాతి భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోంది. నయా ఉదారవాద విధానాల పుణ్యమా అని సమాజంలో ఎక్కువ మందికి నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారింది. ఇప్పటికే కేంద్ర పాలకవర్గాలు ఒక పథకం ప్రకారం ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ దాని పీక నులుముతున్నారు. ఆధునిక జీవన ప్రమాణాలకు తగినట్లుగా ప్రభుత్వ విద్యను పరిపుష్టం చేయాల్సి వుండగా, దానికి భిన్నంగా కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నారు. విద్యను సరుకుగా మార్చి, ప్రాథమిక విద్యావ్యవస్థ తల్లివేరును పెరికివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ ఆ బుద్ధి జీవులు ఎదిగే బడులలో అజ్ఞాన, అశాస్త్రీయ పాఠ్యాంశాలను విద్యార్థుల మెదళ్లలో చొప్పిస్తున్నారు. జాతీయ విద్యావిధానం పేరుతో విజ్ఞాన వాటికలను మూసివేస్తున్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చేసి విద్యార్థుల మెదళ్లకు ఆ చీకట్లు అంటుకోకుండా చూడాల్సింది పోయి వారిని చీకటిలో ఉంచడం ఎంతవరకు సమంజసం? 'విద్యా గుళ్లు మూసినా, ప్రశ్నించే మనసుల తలుపులు మూయలేరు' అంటారు దాశరథి. అత్యంత చిన్న దేశమైన క్యూబాలో చదువు బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటోంది. విద్యలో దేశంలోనే అగ్రస్థానంలో వున్న కేరళ, ప్రభుత్వ విద్యకే పెద్ద పీట వేస్తున్నది. నిజానికి ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడితే, దానికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. బడి అంటే, చీకటి నుండి వెలుగుకు ప్రయాణమన్న నానుడిని నిజం చేసుకోవాలి.

# అహింస, ప్రేమతో జగతికి శాశ్వతశక్తి



మనిషి పుట్టుకతోనే ఆశలు, ఆలోచనలు, అనుభూతులు అనే వరాలు పొందాడు. ఇతర ప్రాణులతో పోల్చితే తనలోని మానసిక శక్తి అతడిని ప్రత్యేకుడిగా నిలబెట్టింది. పరస్పరం సహాయం చేసుకోవడమే తన నిజమైన బలం అని గ్రహించిన క్షణమే మానవతా మార్గం మొదలవుతుంది. కానీ ఈ బలాన్ని తప్పుదోవ పట్టిస్తే హింస, విధ్వంసం, స్వార్థం అనే అంధకారాలు పుట్టుకొస్తాయి. ప్రకృతిని రక్షించే స్థానంలో దాన్ని దోపిడీ చేయడం, మనిషిని ఆదుకోవలసిన చోట నరహత్యలు చేయడం-ఇవన్నీ మానవ విలువలు మసకబారినప్పుడు జరిగే దుర్పరిణామాలు. నరుడిని నరుడు ఆదుకుంటే అది దైవత్వానికి ప్రతిరూపం. ఆపదలో ఉన్న మనిషికి చేయి అందించడం జీవనానికి వెలుగునిస్తుంది. ఆకలి తీర్చడం, రోగికి ఔషధం అందించడం, కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడం-ఇవే మానవత్వపు నిజమైన పుష్పాలు. ఆ పుష్పాల పరిమళం సమాజమంతా నింపుతుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఆకలి, విపత్తులు మనుష్యులను అణచివేస్తున్నా, మానవతా మూర్తులు (%ఎబఖఅఈఎ ఆఎశీఅం%) ముందుకు వచ్చి కాపాడుతున్నారు. ప్రాణాలను పణంగా పెట్టి సహాయం అందించే వారిని మనసారా వందనం చేయాలి. ఒకరి ప్రాణం కోసం త్యాగం చేయడం మానవత్వానికి ఉన్నత శిఖరం. ప్రతి మనిషి తన వంతు సహానుభూతి చూపగలిగితే సమాజం శాంతి బాటలో నడుస్తుంది. వైద్యులు, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసు సిబ్బంది, సేవా సంస్థల కార్యకర్తలు- తమదైన విధంగా మానవత్వపు జ్యోతిని వెలిగిస్తున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మనమూ చేయూతనిచ్చే అలవాటు పెంపొందించుకోవాలి. హింస, ద్వేషం, రాక్షసత్వం అన్నీ తాత్కాలిక చీకట్లు మాత్రమే. మానవత్వం అనే దీపం వెలిగితే అవన్నీ చెదిరిపోతాయి. చెట్టు వలె పెరిగి చెట్టు వలె నీడనిచ్చే గుణం మనిషి స్వభావమవ్వాలి. లోకమంతా మానవత పరిమళంతో నిండిపోయినప్పుడే నిజమైన శాంతి యుగం సాకారం అవుతుంది. ప్రపంచ మానవత్వ దినోత్సవం సందర్భంగా అనేక దేశాలలో విభిన్న కార్యక్రమాలు జరుగుతాయి. ఇండోనేషియాలో మానవతా రాత్రి కార్యక్రమం పేరిట యువతకు అవగాహన పెంచే సమావేశాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, చర్చా వేదికలు, సేవా సంస్థల ప్రదర్శనలు నిర్వహిస్తారు. అదే దేశంలో విపత్తు నిర్వహణ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో ముం దస్తు జాగ్రత్తలపై అవగాహన కలిగిస్తూ ప్రజలకు ప్రత్యక్ష ప్రదర్శనలు చూపిస్తారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగరంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ స్థాయి సభలు జరుగుతాయి. ఈ సందర్భంగా మానవతా సేవకుల త్యాగాలను గుర్తుచేసి గౌరవిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి, రెడ్‌క్రాస్, ఇతర సేవా సంస్థలు మనిషి కోసం మానవత్వం అనే భావజాలంతో ప్రచార యాత్రలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు, స్థానిక సంఘాల శక్తివంతరణ వంటి కార్యక్రమాలను చేపడతాయి. ఐరోపా దేశాలు కూడా ఈ రోజు మానవతా సేవకులను రక్షించేందుకు, సహాయక నిధులను సమకూర్చేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకుంటాయి. అమెరికాలోని కొన్ని సేవా సంస్థలు మానవతా వీరుల కథలను విన్నవిస్తూ సంగీత కార్యక్రమాలు, వర్చువల్ సమావేశాలు నిర్వహించి సేవకులను గౌరవిస్తాయి. ఈ అన్ని కార్యక్రమాల ద్వారా మానవతా విలువల పట్ల గౌరవం పెరుగుతుంది, సహాయానికి సిద్ధపడే మనసు బలపడుతుంది, సమాజం శాంతి బాటలో నడవడానికి ప్రేరణ లభిస్తుంది. భారతదేశంలో మానవత్వం అనే విలువ ప్రాచీన సంస్కృతిలోనే ప్రతిబింబించబడింది. వసుధైక కుటుంబకం అనే మ హెూన్నత సూత్రం మన భూభాగపు మానసిక ధనాన్ని ప్రతిబింబిస్తుంది. అన్నింటినీ కుటుంబ సభ్యుల్లా భావించే మన దృక్పథమే మానవత్వానికి అసలు మూలం. ఇక్కడి తత్వం లో దయ, కరుణ, దానం, పరమార్థం వంటి విలువలు ప్రధానంగా నిలిచాయి. ప్రతి కాలంలోనూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, దుస్తులు లేని వారికి వస్త్రం అందించడం, అనారోగ్యంతో ఉన్నవారికి ఔషధం ఇవ్వడం, వృద్ధులు, అనాథలు, వికలాంగులకు చేయూతనివ్వడం వంటి సేవా భావం కొనసాగుతూ వచ్చింది. నేడు దేశవ్యాప్తంగా అనేక సేవా సంస్థలు, స్వచ్ఛంద సంఘాలు, ఆశ్రమాలు, మతపరమైన సేవా కేంద్రాలు మానవతా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు, ఆహార పంపిణీ కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, అనాథాశ్రమాలలో సేవా కార్యక్రమాలు, పాఠశాలలలో విద్యా సామగ్రి పంపిణీ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా రెడ్‌క్రాస్ సంఘం, రోటరీ, లయన్స్ వంటి సంస్థలు మాత్రమే కాకుండా, అనేక స్థానిక స్వచ్ఛంద సంఘాలు విపత్తు పరిస్థితుల్లో ముందుకు వచ్చి ఆపన్నహస్తం అందిస్తున్నాయి. దేశవ్యాప్తంగా యువత రక్తదానం, అవయవదానం, పర్యావరణ పరిరక్షణ వంటి ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా మానవత్వానికి కొత్త శక్తిని ఇస్తున్నారు. ఈ విధంగా భారతదేశం తన ప్రాచీన తాత్విక విలువలను నేటి సమాజంలోను ప్రతిఫలింపజేస్తూ, మానవీయ సహకారానికి మార్గదర్శిగా నిలుస్తోంది. మనిషి స్వార్థం కోసం యుద్ధాలు చేస్తే వినాశనం తప్పదు పరహితం కోసం చేయి అందిస్తే శాంతి పుష్పాలు విరియుతాయి మానవత్వం అనేది సరిహద్దులకు పరిమితం కాని సర్వలోక గుణం ప్రతి అన్యాయం ముందు మౌనం కాపాడటం కన్నా చిన్న సహాయం చేయడమే మహత్తరమైన కర్తవ్యము ఒకరి కడుపు నింపడం ఒకరి కన్నీరు తుడవడం ఒకరి ప్రాణం రక్షించడం భూమ్మీద నిజమైన పుణ్యకార్యాలు ఐక్యరాజ్యసమితి చూపుతున్న మార్గం మనందరినీ మానవీయ విలువల వైపు నడిపించాలి ప్రతి దేశం ప్రతి సమాజం ప్రతి మనిషి తన వంతు చేయూతనివ్వగలిగితే భూమి స్వర్గధామంగా మారుతుంది మనసులోని ద్వేషాన్ని తుడిచిపెట్టి స్నేహాన్ని పంచితేనే శాంతి సాధ్యం అవుతుంది పుట్టుక మానవుడిగా అయితే బతుకులో దయ కరుణ పరహితం ఆచరించగలిగినవాడే నిజమైన మనిషి అవుతాడు ఈ లోకాన్ని నిలబెట్టే అసలు శక్తి ఆయుధాలది కాదు ప్రేమ కరుణలే ఆ ధ్రువ దీపాలు.